

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
కర్నూలు నంద్యాల
సోమవారం | 26 మే 2025
పేజీలు 8





దేవనకొండ ,మేజర్ న్యూస్ : మందై చిందై మత్తుగా మందు తాగాలి జోరుగా రోడ్డుపై తూలాలి ఎవరు ఎలా చస్తే మనకేంటి మనకు కావాల్సింది ఆదాయమే కదా అన్న చందంగా ఉంది ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో మద్యం షాపుల కథ.గత ప్రభుత్వంలో మద్యం షాపులు గ్రామానికి దూర ప్రాంతంలో ఉండాలనే నిబంధనల ను గాలికొదిలేశారో ఏమో తెలియదు కానీ దేవనకొండలోని ఓ మద్యం షాపుకు మాత్రం అధికారులు కర్నూలు-పత్తికొండ ప్రధాన రహదారిలో అనుమతులిచ్చారు. దీంతో మండలంలోని సామాన్య ప్రజలతో పాటు అటు కర్నూలు,ఆదోని,బళ్లారి ఇటు పత్తికొండ,గుత్తి,

మిగతా 2లో

- ప్రధాన రహదారిలో మద్యం షాపు..
- రోడ్డు పై మందు బాబులు.. ఇబ్బందుల్లో వాహనదారులు..
- అంబులెన్స్సులకు దారివ్వని వైనం..
- చెలరేగుతున్న దొంగలు
- పట్టించుకోని అధికార యంత్రాంగం
- సామాన్యులు బలి కావాల్సిందేనా..?



మద్యం షాపు ముందు వెళుతున్న బాలిక,108 అంబులెన్స్

## మందు బాబులిలా..
# ముందుకు సాగేదెలా..?



మద్యం షాపు ముందు పరిస్థితి



- నేడు రోహిణి కార్తే ఆరంభం..
- వాతావరణంలో భిన్నమార్పులు
- అన్నదాతలకు ఆందోళననా..ఆనందమా..?
- విత్తుసాగు పై మీమాంస
- వైశాఖంలో కనిపించని పాయిశాఖం

ఎమ్మిగనూరు, మేజర్న్యూస్ ప్రతినిధి : ఆకాశం మబ్బులు కమ్ముకోవడానికి ఇంకా చాలా సమయం ఉండగానే.. వాతావరణం చల్లబడటానికి కాలం కలసిరాక ముందే.. వైశాఖంలో పొయిశాఖం అనేది పెద్దలు చెప్పినట్టు కనిపించకుండానే..ఇక నేడు రోళ్లు పగిలే ఎండలు ఆరంభం అయ్యే గడియలు రోహిణి కార్తె కూడా ఆరంభం కానుంది వీటన్నింటికి వాతావరణం స్వస్తి పెనుమార్పులతో ముందే వానలకు స్వాగతం పలికింది.ఇటీవల చల్లబడ్డ మార్పులు కమ్ముకొస్తున్న

మిగతా 2లో



కారుమబ్బులు కమ్ముకున్న దృశ్యం( ఫైల్ఫోటో)

## మృగశిరకు ముందే
# ముసురేసింది..!!



రైతు పొలంలో విత్తు వేస్తున్న దృశ్యం( ఫైల్ఫోటో)

### పసికందును వదిలేసిన
## కసాయి తల్లి



తల్లి వదిలేసిన చిన్నారి

కర్నూలు క్రైం, మేజర్న్యూస్ : కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఓ తల్లికి ఏం బాధ వచ్చిందో తెలియదు కాని 4 నెలల పసికందును వదిలేసి కసాయి తల్లిగా మిగిలింది. వివరాల్లోకి వెళితే ఆదివారం స్థానిక

మిగతా 2లో

### ఛత్తీస్ ఘడ్ నక్సలైట్ల ఎన్ కౌంటర్లో
## ఆస్పరి వాసి మృతి



కుల నిర్మూలన పోరాట సమితి నిరసనలో లలిత, పాత చిత్రం



ఎన్ కౌంటర్లో మృతి చెందిన లలిత అలియాస్ సంగీత

- ఛత్తీస్ ఘడ్ నక్సలైట్ల ఎన్ కౌంటర్ లో మృతి చెందిన లలిత అలియాస్ సంగీత..
- లలిత ఆస్పరి వాసిగా గుర్తించిన పోలీసులు..
- ములుగుందం గ్రామం నుండి 25 ఏళ్ల క్రితం వెళ్లిన లలిత..

ఆలూరు,ఆస్పరి,మేజర్ న్యూస్ : ఛత్తీస్ ఘడ్ రాష్ట్రం నారాయణ పూర్ జిల్లాలో మావోయిస్టులకు పోలీసులకు మధ్య ఈ నెల 21 వతేదిజరిగినకాల్పుల్లో 27 మంది నక్సలైట్లు మృతి చెందగా అందులో సం బాలకేశవరావు అలియాస్ బసవరాజుతో సహా కర్నూలు జిల్లా ఆస్పరి మండలం ములుగుందం గ్రామానికి చెందిన లలిత అలియాస్ సంగీత మృతి చెందడంతో ఒక్కసారిగా

మిగతా 2లో

### శిథిలావస్థకు చేరుకున్న
## అతిథి గృహం

- అతిథులకు విశ్రాంతికి కొరవ..?
- అతిథి గృహం ఏర్పాటుకు ముందుకు రాని ప్రభుత్వం



చాగలమర్రి,మేజర్ న్యూస్ : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి మండల కేంద్రంలో ప్రభుత్వ అధికారుల ఉన్నతాధికారుల విడిది కోసం విశ్రాంతి భవనాలను ఏర్పాటు చేసింది. అందులో భాగంగానే ఉమ్మడి కర్నూలు జిల్లాకు చివరి మండలమైన చాగలమర్రిలో ఆర్ అండ్ బి శాఖ ఆధ్వర్యంలో సుమారు 6 ఎకరాలలో భూమి కొనుగోలు చేసి విశ్రాంతి భవనం అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఆనాటి నుండి 1990 - 2000

మిగతా 2లో

### మాఊరి సమస్యలు వినేదెవ్వరు..
## పట్టించుకునేవారేరి.. ?

- 3వేలకు పైగా జనాభా నివాసం..
- త్రాగునీటి సమస్యతో సతమతమవుతున్న గ్రామస్తులు..
- డ్రైనేజీలు,సిమెంట్ రోడ్లు అస్థవ్యస్థం..
- పట్టించుకోని గ్రామ పంచాయతీ కార్యదర్శి
- బిందె నీటి ధర రూ.5 నుంచి రూ.10లతో కొనుగోలు
- అధ్వాన స్థితిలో ఎమ్మిగనూరు టు కంభళదిన్నే ఆర్ అండ్ బి రోడ్డు
- 'గృహ నిర్మాణాలకు నోచుకోలేని పేదలు

2లో



వీధుల్లో వర్షపు మురికినీరు నిలువ ఉన్న దృశ్యం

సూర్య
సోమవారం | 26 మే 2025

# మృగశిరకు ముందే ముసురేసింది..!!

(మొదటి పేజి తరువాయి)

కారుమబ్బులు.. కురుస్తున్న వానలతో భిన్నమార్పులు కనిపిస్తున్నా యి.. పొలాలు పదునెక్కేంతటి వానలు పడ్డా అన్నదాతకు ఎక్కడో ఆందోళన.. చినుకులు పుడమితల్లిని చిత్తడి చేసినా ఆనందం ఉన్నా విత్తు సాగు అయిపొయ్యాక ఏమి జరుగుతుందనే భయం.. అభయం అందక అంతా భ్రాంతిలో ' సాగు ' కు సన్నదం అవుతుంది కర్షకలోకం..

వరసగా రెండు సంవత్సరాలు అతివృష్టి, అనావృష్టిల కారణంగా పంటలు దిగుబడులు రాక పెట్టుబడులు అందక తీవ్ర నష్టాలు చవిచూశారు.. పండిన పంటలకు గిట్టుబాటు దరలు అందక నిరాశ చెందారు.. మరోపక్క నకిలీ విత్తుకూడా చిత్తుచేసింది అనే చెప్పవచ్చు.. ఇంత జరుగుతున్నా పాలక ప్రభుత్వం అన్నదాతలపై శీతకన్ను పెట్టిందనే చెప్పాలి.. ఆశల పల్లకిలో రెండేళ్లుగా వస్తున్న నష్టాలను పూడ్చుకుందాం అనే అశలు ఉన్నప్పటికి గత 10 రోజులుగా వాతావరణంలో మార్పులు కాస్తా ఆందోళనను కలిగిస్తున్న అంశంగానే చెప్పుకోవచ్చు.. ముందస్తు మురిపించి తర్వత ఎక్కడ పంటలను ఎండగడతాయో అన్న అనుమానాలు లేకపోలేదు.. ఇటీవల భారీగా కురుస్తున్న వానలకు వంకలు, వాగుల పొంగి నదులు, జలాశయాలకు వరదనీరు చేరుకుంటుంది. నదీతీరాల్లో మాత్ర వరిసాగుకు నారులు వేసుకుంటే కాస్తా ముందస్తు నాట్లు పడతాయన్న ఆనందం అక్కడి రైతుల్లో కనిపిస్తుంది.. అదునుగా పత్తిసాగుకు వానలు పడ్డా ముందురోజుల వాతావరణ పరిస్థితి కాస్తా గందరగోలం పెడుతుంది.. ఇక రెండురోజులు వైశాకమాసం పోవడానికి సమయం ఉన్నా రోహిణి కార్తె ఏమిచేస్తుంది ఎండలు ఒక్కసారిగా మండితే ఎలా.. అనుకుంటున్నా వాతావరణ శాఖ చల్లటి కబురు చెప్పి ముందుగానే రుతుపవనాలు ఆరంభం అయ్యాయనే సాంకేతాలు ఊరటను కలిగిస్తున్నా .. సాగుబడి ఎలా చెయ్యాలనే మీమాంస మాత్రం వదలడంలేదు..

# పసికందును వదిలేసిన కసాయి తల్లి

(మొదటి పేజి తరువాయి)

ఆసుపత్రిలోని చిల్డ్రన్స్ వార్డులో 4 నెలల చిన్నారిని ఓ తల్లి వదిలేసి వెళ్లింది. చిన్నారి ఏడుస్తుండడంతో స్థానికులు విచారణ చేయగా అక్కడ ఎవ్వరు లేకపోవడంతో త్రీటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. త్రీ టౌన్ ఇంచార్జ్ అయిన వన్ టౌన్ సిఐ రామయ్యానాయుడు ఆసుపత్రికి చేరుకుని చిన్నారిని చూసి చుట్టుపక్కల వారిని విచారించారు. అయితే ఎవ్వరు స్పందించకపోవడంతో ఐసిడిఎస్ చైల్డ్ హెల్ప్ లైన్ 1098కి డిస్టిక్ చైల్డ్ ప్రొటక్షన్ ఆఫీసర్ శారదకు ఫోన్ చేశారు. ఆమె తన సిబ్బంది కేస్ వర్కర్లు ఉమా మహేశ్వరి, ప్రవళికలను ఆసుపత్రికి పంపి చిన్నారి పరిస్థితిని గమనించి వైద్యులతో చికిత్స ఇప్పించిన అనంతరం వన్‌స్టాప్ సెంటర్ ఏఎస్ఐ శ్రీనివాసులుకు చిన్నారిని అప్పజెప్పగా ప్రస్తుతం పాప ఇన్‌టెన్‌సివ్ కేర్‌లోనే చికిత్సను అందిస్తున్నామని నేడు సిసి ఫుటేజ్ ఆధారంగా తల్లిని గుర్తిస్తామని ఏఎస్ఐ తెలిపారు. చిన్నారి ఆరోగ్యం మెరుగుపడిన తర్వాత కూడా తల్లి రాకపోతే శిశు గృహానికి తరలిస్తామని తెలిపారు.


చిన్నారిని చేరదీసిన ఐసిడిఎస్ కేస్ వర్కర్స్, ఆసుపత్రి సిబ్బంది

# మాఊరి సమస్యలు వినేదెవురు..పట్టించుకునేవారేరి.. ?



**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** కర్నూలు జిల్లా పెద్దకడుబూరు మండల పరిధిలోని కంభళదిన్నే గ్రామంలోనిప్రజలు ప్రతినిత్యం సమస్యలతో సతమతమవుతున్నప్పటికి మాఊరు సమస్యలు గోడు వినేదెవురు పట్టించికునేదెవురు అని గ్రామస్తులు అటు అధికారులను ఇటు. ప్రజా ప్రతినిధులపై ఒకింత అసహనం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా తమ గ్రామంలో సుమారు గా 3వేలకు పైగా జనాభా ఉందని గ్రామస్తులు తెలిపారు.గ్రామంలో ప్రధానంగా తాగునీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు. గతంలో తాగునీటి కోసం గ్రామానికి సమీపంలో ఉన్న వంక వాగుల్లో చెలిమిలు తవ్వి ఆనీటిని వడపోసుకొని తమ గొంతులను తడపుకోనే వారమని కాలానుగుణంగా మార్పులు రావడం జరిగిందని తెలిపారు. గ్రామంలో చేతి పంపు బోర్లులో వచ్చే నీరు ఫ్లోరైడ్ నీరు రావడం వల్ల ఆనీటిని తాగలేక కేవలం పశువులకే ఉపయోగించి కుంటున్నామని వారు చెప్పారు. దీంతో మంచి నీళ్లు ఒకబిందె నీరు రూ 5లు నుంచి 10రూపాయలు వరకు కొనుగోలు చేసుకుని తాగాల్సిన పరిస్థితి ఏర్పడిందని పెద్ద కుటుంబాలైయితే రోజువంద రూపాయలు వెచ్చించి తాగుతున్నామన్నారు. అధేవిధంగా గ్రామంలో ఓహెచ్ఆర్ ట్యాంకు ఉన్నా ఫలితం లేకుండా పోయింది. అలాగే గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైంది. పారిశుధ్యం పూర్తిగా లోపించిందని దీంతో రోగా లు బారిన జనం పడుతున్న అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదన్న విమర్శలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. మురుగు మురుగు కాలువల్లో పూడిక పేరుకొని పోయి దుర్వాసన వెదజల్లు తోంది. దీంతో మలేరియా. టైఫాయిడ్. డెంగ్యూ వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు.అలాగే సిమెంటురోడ్లు లేవని. వర్షకాలం వస్తే మాఊరు ప్రజలు నిత్యం సమస్యలతో సతమతమ వుతున్నారు. అలాగే గ్రామంలో నాడు.. నేడు పథకం కింద పాఠశాల అదనపు గదుల నిర్మాణం పనులు కోసం లక్షలాది రూపాయలు వెచ్చించినప్పటికి నేడు పాఠశాల బిల్డింగ్ భవనాలు అసంపూర్తిగా మిగిలిపోయాయిని అన్నారు. అలాగే ఇటీవల వైసిపి ప్రభుత్వం లో పేదలకు జగనన్న ఇళ్లు మంజూరు చేసి ఏళ్లు గడుస్తున్నా నేటికీ అసంపూర్తిగానే మిగిలిపో యాయిని. అలాగునే కంభళదిన్నే నుండి ఎమ్మిగ నూరు మధ్య గల ఆర్ అండ్ బి రోడ్డుకు నిధులు మంజూరైన నేటికి ఆర్ అండ్ బి శాఖాధికారులు పనులు ప్రారంభించక పోవుడం విచారకరం అని గ్రామస్తులు వాపోతున్నారు. ప్రతి ఎన్నికల్లో మాఊరు ప్రజలు చేత ఓట్లు వేయించుకొని తీరా గెలిచిన తరువాత తమ గ్రామా సమస్యలు కాని పట్టించుకోకపోవడం లేదని ప్రజా ప్రతినిధులు. అధికారులు స్పందించి తమ ఊరు ప్రజలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# మందు బాబులిలా..ముందుకు సాగేదెలా..?

(మొదటి పేజి తరువాయి)

గుంతకల్ వెళ్లాల్సిన ప్రయాణికులు మాత్రం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.మధ్యం షాపుకు వచ్చిన మందు బాబులు తమ వాహనాలను రహదారికి ఇరు వైపులా రోడ్డు పైనే వదిలి వెళ్తున్నారు. అంతే కాకుండా మధ్యం మత్తులో తూలుతూ రోడ్డుపై అడ్డదిడ్డంగా విచ్చలవిడిగా వస్తున్నారు.దీంతో ఆయా గ్రామాల నుండి చదువు నిమిత్తం దేవనకొండకు వస్తున్న విధార్థినీ,విధ్యార్థులే కాక తమ పనులపై వెళ్తున్న ద్విచక్ర వాహనదారులు,నాలుగు చక్రాల వాహనా దారులతో పాటు ఆర్టీసి బస్సులు కూడ ఆ ప్రాంతంలో ఇబ్బంది పడుతూనే వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది.మండలంలోని గ్రామాలలో ఏ ప్రమాదం జరిగినా అత్యవసరంగా కర్నూలుకు వెళ్లాల్సిన పరిస్థితి.ఇందులో బాగంగా అత్యవసర సమయంలో 108 అంబులెన్సులకు కూడ దారి ఇవ్వని పరిస్థితులు అక్కడ కనిపిస్తున్నాయి.

**బహిరంగ ప్రదేశాలలోనే మద్యం సేవించడం :** మండలంలోని గ్రామాలతో పాటు మండల కేంధ్రమైన దేవనకొండలో కూడ మందు బాబుల ఆగడాలకు అదుపు లేకుండా పోయింది.ఎక్కడ పడితే అక్కడ భహిరంగ ప్రదేశాలలో మధ్యం సేవిస్తూ సామాన్య ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు.మండల కేంధ్రంలో పోలీస్ స్టేషన్, పోలీసులు ఉన్నప్పటికీ మందు బాబులను నియంత్రించకపోవడం గమనానర్హం.దేవనకొండలో ఎక్కడ చూసినా రోడ్లపై అడ్డదిడ్డంగా వాహనాల పార్కింగ్,ప్రభుత్వం కార్యాలయాల ఆవరణంతో పాటు పలువురి నివాస గృహాల ముందు,భహిరంగ ప్రదేశాలలోనే విచ్చలవిడిగా మందు బాబులు మధ్యం సేవిస్తున్నారంటే అసలు పోలీసు యంత్రాంగం ఉన్నట్టా లేనట్టా అనే అనుమానాలను ప్రజలు వ్యక్తం చేస్తున్నారు.

**నెలలో రెండు బైకులు చోరీ :** మధ్యం షాపు సమీపంలో ఉన్నటువంటి నివాసులు తమ ఇంటి ముందు పార్కింగ్ చేసుకున్న ద్విచక్ర వాహనాలకు భద్రత కరువైంది.ఇందులో భాగంగానే నెల రోజుల వ్యవధిలోనే రెండు బైకులు చోరీకి గురి కావడంతో అక్కడ నివాస వాసులు భయభ్రాంతులకు గురవుతున్నారు.మందు బాబుల ఆగడాలతో అక్కడ ఎప్పుడు ఎలాంటి సంఘటనలు జరుగుతాయోనని ఆంధోళన చెందుతున్నారు.మందు బాబుల వింత చేష్టలు చూడలేక తలుపులు వేసుకుని లోపలే ఉండటంతో పలువురు దొంగలకు అవకాశంగా మారిందని కానీ పోలీసులు మాత్రం కనీస ప్రక్షాళన చేపట్టడం లేదని పలువుర విమర్శిస్తున్నారు.


మహేంద్రనాయుడు

**అధికారులకు చిత్తశుద్ధి ఉందా : మహేంద్ర నాయుడు :** ప్రధాన రహదారిలో నిత్యం వందలాది వాహనాలలో వేలాది మంది ప్రయాణికులు వెళ్తున్న విషయం తెలిసినా అక్కడ మధ్యం షాపునకు అనుమతినిచ్చిన సంభంధిత అధికారులకు అసలు చిత్తశుద్ధి ఉందా అని యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మహేంధ్ర నాయుడు ప్రశ్నించారు.సూర్య ప్రతినిధితో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో మధ్యం యధేచ్ఛగా విక్రయిస్తున్నారని అందుకు అధికారులు కూడ సహకరించడం సిగ్గుచేటన్నారు.నిత్యం విధ్యార్థులు, సామాన్య ప్రజలు ప్రయాణిస్తున్న రహదారిలో మధ్యం షాపును తొలగించాలని లేని పక్షంలో రానున్న రోజుల్లో విధ్యార్థులు,ప్రజల మద్దతుతో జిల్లా కేంధ్రంలో ఆంధోళనలు చేపడతామని హెచ్చరించారు.

# ఛత్తీస్ ఘడ్ నక్సలైట్ల ఎన్ కౌంటర్‌లో ఆస్పరి వాసి మృతి

(మొదటి పేజి తరువాయి)

గ్రామంలో భయాందోళనలు అలుముకున్నాయి. ఆస్పరి మండలం ములుగుందం గ్రామానికి చెందిన మాదిగ దుబ్బన్న ఎస్తే రమ్మ దంపతులకు ఏడుగురు సంతానంలో మొదటి కుమార్తె లలిత. గత 25 ఏళ్ల క్రితం హైదరాబాద్ కు వలసవెళ్లి అక్కడే నర్సుగా జీవితం ప్రారంభించి కుల నిర్మూలన పోరాట సమితి సభ్యురాలిగా పని చేసింది.అలాగే ఆదివాసీలకు వైద్యం అందిస్తూ మావోయిస్టుల సేనలో చేరింది.15 ఏళ్ల వయసులో ఇల్లువిడిచి వెళ్లిన లలిత 25 ఏళ్ల తర్వాత చత్తీస్ ఘడ్ రాష్ట్రంలో పోలీసుల కాల్పుల్లో శవమై తేలింది. గ్రామం నుండి వెళ్లిన లలితను తల్లిదండ్రులు వెతికి చివరికి చనిపోయినట్లుగా భావించి వెతకడం ఆపివేశారు.అయితే ఇన్ని ఏళ్ళల్లో ఒక్క సారి అయినా గ్రామానికి రాని లలిత అలియాస్ సంగీత హైదరాబాద్‌లో కులవివక్ష నిర్మూలన పోరాట సమితి లో దళిత మృతుల తరుపున పోరాడుతూ2004తర్వాత నక్సలైట్ల జీవితంలోకి వెళ్ళింది. లలిత ఉంటున్న దళాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న కేశవరావు తలకు ప్రభుత్వం కోటిన్నర రివార్డు ప్రకటించగా అటువంటి వ్యక్తి వెంట లలిత ఉండడం అది ములుగుందం నుండి చత్తీస్ ఘడ్‌కు సాగిన జీవిత ప్రయాణంలో పోలీసుల ఎన్ కౌంటర్‌లో మృతి చెందిందని సోషల్ మీడియాలో లలిత ఫొటో లు రాగానే గ్రామంలో ఉన్న కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు. చనిపోయింది తమ అమ్మాయి అని 25 ఏళ్ల నుండి కనిపించకుండా వెళ్లిన లలిత మృతదేహాన్ని చూడడానికి చత్తీస్ ఘడ్ వెళ్ళడానికి తల్లిదండ్రులు భయాందోళన చెందుతున్నారు. పోలీసులు తమను ఏమి చేస్తారో అని గ్రామంలో కూలి పనులు చేసుకుంటూ జీవిస్తున్న తమ కుటుంబానికి ఎలాంటి ముప్పు వస్తుందో అని ఇంట్లో బిక్కుబిక్కుమంటూ ఉన్నారు.గ్రామస్థులు, చుట్టుపక్కల వారు విషయం తెలిసి విచారించగా తమకు లలితకు ఎలాంటి బంధాలు లేవని రోదించారు. అయితే బంధువులు ఆమె మృతదేహాన్ని చత్తీస్ ఘడ్ నుండి తీసుకురావడానికి పోలీసుల సహకారం కోరినట్లు తెలిసింది. ఏది ఏమైనా చత్తీస్ ఘడ్ ఎన్ కౌంటర్ ఆస్పరికి ముడిపడడంతో మండల ప్రజలు ఆశ్చర్యం చెందుతున్నారు.తమవద్ద లలిత ఫొటో కూడా లేకున్నా ప్రజా సంఘాల నాయకులు లలిత పాల్గొన్న పోరాటాల కార్యక్రమంలో తీసుకున్న ఫొటోలను సోషల్ మీడియా లో ఉంచడంతో ఆమెను గుర్తించారని గ్రామస్థులు తెలిపారు.



దళిత మృత వీరుల సభలో కళాకారులతో కలిసి లలిత

# శిథిలావస్థకు చేరుకున్న అతిథి గృహం

(మొదటి పేజి తరువాయి)

సంవత్సరం వరకు విశ్రాంతి భవనంలో అధికారులు, రాజకీయ నాయకులు, వీఐపీలు విడిది చేసేవారు. ప్రభుత్వ అధికారుల పన్నులు, వివిధ రకాల తూనికలు, రెవిన్యూ రికార్డులు వాటన్నిటిని ఈ విశ్రాంతి భవనం నుండే ఉన్నతాధికారుల కార్యకలా పాలు జరిపేవారు. ఈ భవనం పూర్తిగా శిథిలం కావడంతో ఇక్కడి ప్రభుత్వ కార్యకలాపాలను నిలిపివేశారు. మండలానికి వచ్చే అధికారులకు, రాజకీయ నాయకులకు, వీఐపీలకు విశ్రాంతి కొరవగా ఏర్పడింది. ప్రభుత్వం పునర్నిర్మాణం కోసం చర్యలు చేపట్టక పోగా విశ్రాంతి భవనం ప్రాంగణాలు మొత్తం చిదులా వస్తాకు చేరుకొని పడిపోయాయి. ఆర్ అండ్ బి అతిథి గృహము రోడ్డుకు ప్రక్కనే ఉండడంతో వాహనాలను నిలుపుటం కోసం విశాల మైన స్థలం కూడా అప్పట్లో కొనుగోలు చేసి ఉంచారు. ఈ విశ్రాంతి భవనం 18 జాతీయ రహదారి ప్రక్కనే ఉండటం వలన, పగలమర్రి మండలం ఉమ్మడి కర్నూలు జిల్లాలకు చివరి మండలం, కడప జిల్లాకు బార్డర్ మండలం కావడంతో అతిథుల రాకపోకలు ఎక్కువగా ఉండేవి అందుకే నేమో అప్పటి ప్రభుత్వం సు విశాలమైనటువంటి స్థలములో విశ్రాంతి భవనం ఏర్పాటు చేసి నిర్మించింది. అయితే ఇప్పుడు పూర్తిగా శిథిలం కావడంతో ఈ ప్రహరీ స్థలమును, కాలకృత్యాల కోసం వినియోగించుకోవడమే కాకుండా దట్టమైన ముళ్లపదలు మొలవడం తొ విష సర్పాలకు, పందులకు, మృత కళేబరాలకు, నిలయంగా మారుతుంది. కర్నూల్ కడప జిల్లాలకు చివరి సరిహద్దు మండలం కావడంతో అతిథిగృహం అవసరం చాలా ఉంది. ఇప్పటికైనా స్పందించి ప్రభుత్వ విశ్రాంతి గృహాన్ని ఏర్పాటు చేయాలని పలువురు కోరుచున్నారు.

జనసేన పార్టీ ఆధ్వర్యంలో

# ఉచిత వైద్య పరీక్షలు

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** నంద్యాల బొగ్గులైన్ వీధిలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో సెవెన్ హిల్స్ ఆసుపపత్రి యాజమాన్యం సహకారంతో ఉచిత వైద్య పరీక్షలను నిర్వహించారు ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా టీడీపీ, జనసేన సమన్వయకర్త పిడతల సుధాకర్ పాల్గొ న్నారు. బొగ్గులైన్ జనసేన నాయకులు సింహాసం నాగేష్, సుధామోహన్‌రెడ్డి రాష్ట్ర రామచరణ్ యువ శక్తి అధ్యక్షులు పబ్బతి రవి సమక్షంలో పాల్గొన్న వారికి ఉచిత వైద్య చికిత్సలు చేసి అవసరమైన వారికి మందులు అందజేశారు.సందీప్, సాయి జయంత్, అశోక్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.



సూర్య www.suryaa.com



# 4వ వార్డుకు నీటి సమస్యను పరిష్కరించండి



వాల్‌లో పేరుకుపోయిన మట్టిని తొలగిస్తున్న స్థానికులు

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్‌:** మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలోని 4వ వార్డుకు సంబందించి నీటి సమస్యను పరిష్కరించాలని జిల్లా అధికారి డిఎల్‌పిఓకు వెల్దుర్తి పట్టణానికి 4వ వార్డుకు చెందిన దాదిపోగు రాజేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆదివారం దాదిపోగు రాజేష్ మాట్లాడుతూ పది రోజులకోసారి పబ్లిక్ కొళాయిల ద్వారా త్రాగునీరు వస్తున్నాయని, పక్కనే ఉన్న బీసి కాలనీకి మాత్రం రెండు రోజులకోసారి మంచినీటిని సరఫరా చేయడం జరుగుతుందని, దాని పక్కనే ఉన్నటువంటి వాలు నిర్మించడం జరిగిందన్నారు. ఆ వాలు తిప్పితే దళితులకు త్రాగడానికి నీరు వస్తుందని, అయితే మేము మంచినీరు త్రాగడానికి అర్హులం కాదా అని ప్రశ్నించారు. గత రెండు నెలల క్రితం స్పందనలో అర్జి పెట్టడం జరిగిందని, నేటివరకు పరిష్కారం కాలేదని, ఈ విషయం అర్‌డబ్ల్యుఎస్ ఏఈ దృష్టికి తీసుకొని వెళ్ళగా ఆయన వాలును తనిఖీ చేయడం జరిగింది. ఈ త్రాగునీరు దళితుల కు ఇవ్వకూడదని వాల్‌కు సంబందించిన గుంతను కూడా పూడ్చి వేశారన్నారు. ఈ విషయం ఈనెల 24వ తేది డిఎల్‌బి, ఈఓఆర్‌డి దృష్టికి తీసుకెళ్ళడంతో పంచాయితీ కార్యదర్శినీ కలిసి కూడా జరిగిన విషయాన్ని చెప్పడం జరిగిందన్నారు. ఈ విషయం ఆదివారం పక్కన ఉన్న బీసి కాలనీకి నీళ్ళు వదలడం జరిగింది. పంచాయితీ కార్యదర్శికి, వాటర్ మెన్‌కు ఫోన్ ద్వారా సమాచారం చేరవేసిన మా సమస్య పరిష్కారం కాలేదు. దళితులమైన టువంటి మాకు మంచినీటి సౌకర్యం కల్పి స్తారని ఆశిస్తున్నాము. ఈ కార్యక్రమంలో స్థానికులు ఎం.సునీల్, ఎరుకలి రాజు, డి.రాజు, ఎరుకలి రాము, టి.బెన్నిరాజు, ఎరుకల మునెమ్మ, ఎస్.మాబున్ని, సత్యారా జు, రాధమ్మ, ఎం.మార్తమ్మ, ఎం.గోరంట్ల, ధనరాజు, ప్రేమ్, డి.శ్రీఖర్, బోగోలు మధు, గార్లపాడు హరి, గార్లపాటి యోహోన్‌లు పాల్గొన్నారు.

# 28నుంచి స్వర్ణోత్సవ మహాకుంభాభిషేక మహోత్సవం



**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలోని సంజీవనగర్ రామాలయం నిర్మించి 50వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా స్వర్ణోత్సవ మహాకుంభాభిషేక మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు శ్రీభగవత్ సేవా సమాజ్ అధ్యక్షులు సూరయ్య, మధుసూధన్‌లు తెలిపారు. ఆదివారం ఆలయ కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ఈనెల 28వ తేదీన ఒడిబియ్యం కార్యక్రమంను సాంప్రదాయ పద్ధతిలో ఉంటుందని, 29వ తేదీన కలశ సంకల్ప పూజ, సాయంత్రం 4గంటలకు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం నుంచి సంజీవనగర్ రామాలయం వరకు శ్రీ జగద్గురు పుష్పగిరి శంకరాచార్య మహా సంస్థాన పీఠాధీశ్వరులు జగద్గురు శ్రీ అభినవోద్ధండ విద్యాశంకర భారతీస్వామి వారికి శోభాయాత్ర ఉంటుందని, సాయంత్రం 6గంటలకు స్వామి వారి అనుగ్రహ భాషణం, 30వ తేదీ మహాకుంభాభిషేక కార్యక్రమం ఉంటుందన్నారు. పీఠాధిపతుల ఆచార్యత్వంలో యజ్ఞ యాగాదులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యాగశాల ప్రవేశానికి సాంప్రదాయ వస్త్రములు మాత్రమే ధరించిన వారికి అనుమతి ఉంటుందన్నారు.

# ఎమ్మిగనూరు నుండి కోసిగి వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డుకు నిర్మాణం పనులు చేపట్టాలి

**ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్యం వలన పూర్తిగా దెబ్బతిన్న ఎమ్మిగనూరు - కోసిగి ప్రధాన రహదారి**

**సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఎం.సత్యన్న**




**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** ఎమ్మిగనూరు నుండి కోసిగి వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డుకు వేంటనే రోడ్డు నిర్మాణం పనులను చేపట్టాలని సిపిఐ (ఎంఎల్) న్యూడెమొక్రసీ జిల్లా నాయకులు ఎం సత్యన్న ఆదివారం విలేకరులకు విడుదల చేసిన ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. అలాగే ఈప్రధాన రహదారి పూర్తిగా గుంతలు మయంతో అధ్వానంగా తయారైందన్నారు. అలాగే సిపిఐ (ఎంఎల్ )న్యూడెమొక్రసీ జిల్లా నాయకులఆదివారం నాడు స్థానిక ఎమ్మిగనూరు పట్టణంలోని ఎమ్మిగనూరు – కోసిగి రహదారి వద్ద స్థానిక గ్రామస్తులతో, వాహనదారులతో కలిసి రాస్తారోకో నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఎమ్మిగనూరు నుండి కోసిగి వెళ్లే ప్రధాన రహదారి పూర్తిగా గుంతలమయంతో ఏర్పడి అధ్వానంగా తయారైందని తక్షణమే ఆర్ అండ్ బి అధికారులు నూతన రోడ్డు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రధానంగా ఈ రహదారిపై కమ్మలదిన్నెహెచ్ మురువణీ. కోసిగి గ్రామానికి వెళ్లే వాహనదారులు ప్రతి నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అదే విధంగా రోడ్డునిర్మణాం పనులకు రూ.ఆరు కోట్లు నిధులు మంజూరైననేటి వరకు మరమ్మత్తులు చేయించడంలో ఆర్ అండ్ బి అధికారులు పూర్తిగా విఫలం చెందారని ఆయన ఆరోపించారు. గ్రామాల నుండి ఈ రోడ్డుపై అత్యవసర పరిస్థితుల్లో 108 వాహనంలో గర్భిణీ స్త్రీలు రావడానికి కూడా రెండు గంటల సమయం పడుతుంది అంటే రోడ్డు ఎంత దెబ్బతిని ఉన్నదని అధికారులు ,ప్రజా ప్రతినిధులు ఆలోచించాలని తెలిపారు. ఇప్పటికైనా రాజకీయ నాయకులు ఉన్నతాధికారులు రోడ్డుపై దృష్టి సారించి వెంటనే పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ (ఎంఎల్)న్యూడెమొక్రసీ నాయకులు బాలరాజు,బాబు, గ్రామస్తులు, వాహనదారులు పాల్గొన్నారు.

# జనసేన సభ్యులకు కిట్లు పంపిణీ

**పాణ్యం, మేజర్‌న్యూస్ :** స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో ఆదివారం జనసేన మండల అధ్యక్షులు జగదీష్ బాబు జనసేన సభ్యులకు కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి ప్రతి ఒక్క జన సైనికుడు కృషి చేయాలని అన్నారు. భవిష్యత్తులో జనసేన పార్టీ మరింత బలంగా తయారవుతుందన్నారు. కార్యకర్తలు ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు. ప్రజలకు ఏదైనా సమస్యలు ఉంటే వాటిని పరిష్కరించాలని అన్నారు. తమతో కాకపోతే పార్టీ దృష్టికి తీసుకురావాలని అన్నారు. వాటికి తమ పరిధి మేరకు పరిష్కరించేందుకు కృషి చేస్తామని అన్నారు. మండల వ్యాప్తంగా దాదాపు 700 సభ్యత్వాలు చేయడం జరిగిందన్నారు. భవిష్యత్తులో ఈ సంఖ్య మరింత పెంచాలని అన్నారు. సభ్యులకు ఏదైనా జరిగితే ఉచిత ప్రమాద భీమా వస్తుందన్నారు. ఇందుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు కృతజ్ఞులై ఉండాలని అన్నారు. జనసేన పార్టీ నాయకులు సుబ్బ కృష్ణ, కర్ణ, కంబయ్య, లక్ష్మీకాంత్, దిలీప్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




# పార్టీ బలోపేతానికి కృషి

**జనసేన క్రియాశీలక సభ్యత్వ కిట్లు పంపిణీ**



సభ్యత్వ కిట్లు పంపిణీ చేస్తున్న నాగరాజు

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్‌:** గ్రామస్థాయి నుండి పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పార్టీ మండల జనసేన నాయకులు నాగరాజు పేర్కొన్నారు. మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలోని జనసైనికులకు క్రియాశీలక సభ్యత్వ కిట్లను ఆదివారం వెల్దుర్తి మండల జనసేన నాయకులు కలుగొట్ల నాగరాజు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనసేన పార్టీకి గ్రామస్థాయిలో అంకితభావంతో పనిచేస్తున్న జనసైనికుల కోసం, వారి కుటుంబాలను రక్షించాలన్న ఉన్నత ఉద్దేశ్యంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ప్రారంభించిన క్రియాశీలక సభ్యత్వ కార్యక్రమం గొప్పదని ఈ సభ్యత్వం ద్వారా ప్రతి సభ్యుడికి రూ.5లక్షలు ప్రమాద భీమా, అలాగే ప్రమాదంలో గాయపడిన వారికి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.50వేలు అందే విధంగా చేయడం ద్వారా పార్టీ తాపత్రయాన్ని స్పష్టం చేశారు. ఏపి డిప్యూటి సిఎం వపన్‌కళ్యాణ్ భావజాలం నచ్చి, ఆయన నిజాయితీపై నమ్మకంతో పార్టీ కోసం పనిచేస్తున్న వారిని ఎల్లప్పుడూ జనసేన పార్టీ ఆదరిస్తుందని, అలాంటి ప్రతి కార్యకర్తకు జనసేన గుండెల్లో చోటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పాల్గొన్నారు.

## ఆత్మరక్షణకు కరాటే అవసరం..జిల్లా అధ్యక్షులు మద్దిలేటి




కరాటే పోటీలను ప్రారంభిస్తున్న జిల్లా అధ్యక్షులు మద్దిలేటి

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్‌:** ఇంటర్‌జోన్ కరాటే ఛాంపియన్స్‌షిప్ వెంకటాద్రి నగర్‌లో ఏపి మార్షల్స్ ఆర్ట్స్ అకాడమీ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటర్ జోన్ కరాటే పోటీలను జిల్లా అధ్యక్షులు మద్దిలేటి క్రీడాకారులతో కలిసి పోటీలను ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన వై.మద్దిలేటి మాట్లాడుతూ క్రీడల పట్ల విద్యార్థులు ఆసక్తి చూపాలని క్రీడల వల్ల శారీరక ధృఢత్వం, ఆత్మరక్షణ వంటి అలవాట్లు ఏర్పడుతాయని విద్యార్థులకు సూచించారు. షిటోకాయ్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ ఇంచార్జ్ హుస్సేన్ మాట్లాడుతూ వేసవికాలంలో విద్యార్థుల వారి యొక్క సమయాన్ని వృధా చేయకుండా కరాటే, బాక్సింగ్ వంటి క్రీడలు నేర్చుకోవడం వల్ల ఎంతో దోహదపడుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏబి మార్షల్స్ ఆర్ట్స్ అకాడమీ కోచ్ ఫయాజ్, చంద్ర, జస్వంత్, మహమ్మద్‌గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## కస్తూరిభా పాఠశాల ప్రవేశాల ప్రక్రియ పూర్తి



సి.బెళగల్ కస్తూరిభా గాంధీ పాఠశాల ఎస్‌ఓ.జ్యోతి

**సి.బెళగల్ మేజర్ న్యూస్:** సి.బెళగల్ మండలంలోని కస్తూరిభా పాఠశాల ప్రవేశాలకు ప్రక్రియ పూర్తయిందని పాఠశాల ఏస్ ఓ జ్యోతి తెలిపారు.2025-2026 విద్యా సంవత్సరానికి గాను అరవతరగతి, ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు సంబందించిన ప్రక్రియ పూర్తి చేశామని అరవతరగతికి 40సీట్లు, ఇంటర్ మొదటి సంవత్సరానికి 40సీట్లు ప్రభుత్వం కేటాయించిందని ఈ ప్రక్రియ మొత్తం ఆన్లైన్ ప్రక్రియ ద్వారా పూర్తి అయిందని పాఠశాల ప్రవేశాలకు అనుమతి పొందిన విద్యార్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్ పూర్తి చేశామని ఎస్ఓ జ్యోతి తెలిపారు.

## నేడు మండలంలో పిజిఆర్ఎస్ నిర్వహణ

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు ప్రజా సమస్యల పరిష్కర వేదిక కార్యక్రమంను ప్రతి సోమవారం నిర్వహిస్తారు. అందులో భాగంగానే మండలంలో ప్రభుత్వ కార్యాలయల నందు పిజిఆర్ఎస్ కార్యక్రమం ద్వారా ప్రజలనుండి వినతులను అధికారులు స్వీకరించి పరిష్కరించేదరు. మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు తెలిపారు.

## నేటీ నుండి యోగాంధ్ర కార్యక్రమం.. ఎంపీడీఓ విశ్వమోహన్



**తుగ్గలి,మేజర్ న్యూస్ :** గ్రామస్థాయిలో, మండల స్థాయిలో యోగాసనముల పోటీలు నేటి నుండి నిర్వహించబడునని ఎంపీడీఓ విశ్వమోహన్ ఆదివారం వేలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ10 నుండి 18 సంవత్సరముల జూనియర్లకు, 19 నుండి 35 సంవత్సరముల వరకు ఉన్న యువతకు మరియు 35 సంవత్సరములు పైబడిన సీనియర్లకు విడివిడిగా పోటీలు నిర్వహించబడునన్నారు. 6 రకముల యోగాసనములు పోటీదారులు వేయవలసి ఉంటుందన్నారు.గ్రామస్థాయిలో 26/5/2025 తేదీ నుండి 30/5/2025 తేదీ వరకు యోగ పోటీలు నిర్వహించబడునన్నారు. మండల స్థాయి పోటీలు తుగ్గలి మండల కేంద్రంలో 2/6/2025 తేదీ నుండి 7/6/2025తేదీ వరకు నిర్వహించబడునన్నారు.గ్రామస్థాయి పోటీలలో గెలిచిన వారికి మండల స్థాయిలో పోటీ నిర్వహించబడునన్నారు. మండల స్థాయిలో గెలుపొందిన వారికి జిల్లా స్థాయిలోనూ.. జిల్లా స్థాయిలో గెలుపొందిన వారికి రాష్ట్రస్థాయిలోనూ పోటీలు నిర్వహించబడునన్నారు. యోగా పోటీలలో పాల్గొనదలచిన వారు తప్పనిసరిగా యోగాంధ్ర యాప్ నందు రిజిస్ట్రేషన్ చేసుకొనవలెనన్నారు. పూర్తి వివరములకు మరియు రిజిస్ట్రేషన్ కొరకు సంబంధిత గ్రామపంచాయతీ కార్యదర్శి వారిని వెంటనే సంప్రదించవలసినదిగా ఎంపీడీఓ కోరారు.

సూర్య www.suryaa.com



# సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా - ఎమ్మెల్యే పార్థసారధి

**– భారతీయ జనతా పార్టీలో అమరావతి నగర్ వాసుల చేరిక**




మాట్లాడుతున్న బిజెపి సీనియర్ నాయకులు

**ఆదోని, మేజర్ న్యూస్ :** వార్డులలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి పేర్కొన్నారు. ఆదివారం అమరావతినగర్‌లోని మున్సిపాలిటీ పరిధిలోని 35వ వార్డు కౌన్సిలర్ లలితమ్మ అధ్యక్షతన ఎమ్మెల్యే సమక్షంలో అమరావతి నగర్ వాసులు వంద కుటుంబాలు బిజెపిలో చేరి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ లలితమ్మ భర్త మధుసూదనశర్మ మాట్లాడుతూ, అమరావతి నగర్ వార్డులో, రోడ్లు, డ్రైనేజీలు, వ్యక్తిగత మరుగుదొడ్ల, సామూహిక మరుగుదొడ్లు లేక మహిళలుబహిర్భూమికివెళ్లాలంటేచాలాఇబ్బందులు పడుతున్నారని, రేషన్ బియ్యం పంపిణీలో కూడ అవకతవకలు జరుగుతున్నాయని, ఇంటి పట్టాలు లేని కుటుంబాలు మా వార్డులో ఎక్కువగా ఉన్నారని, తదితర సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఇప్పటికే అమరావతి నగర్ వార్డుకు రెండుచోట్ల కొట్టడానికి, సామూహిక మరుగుదొడ్లు, యాభై లక్షల రూపాయలతో రోడ్లు వేయడానికి కౌన్సిల్ తీర్మానం కూడ జరిగిందని రాబోయే రోజుల్లో అమరావతి నగర్ వార్డుకు కొంత ఎక్కువ నిధులు కేటాయించడానికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం వార్డులో పర్యటించి ప్రజలను అడిగి సమస్యలను తెలుసుకున్నారు. త్వరలోనే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి సౌత్‌జోన్ బిజెపి అధ్యక్షుడు మహబూబ్ బాష, ఉపాధ్యక్షులుపూలరఘు,బిజెపి సౌత్ జోన్ మహిళా ఉపాధ్యక్షురాలు ఉషారాణి, ముస్లిం మహిళా మోర్చ అధ్యక్షురాలు నూర్జహాన్, పరుశురాం, ఈరన్న, బాలరాజు, తిక్కన్న, నాగేష్, చక్ర, సాయి, జమ్మన్న, సూరి, చరణ్‌తోపాటు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజలకు ఎన్నికల సమయంలో ఇస్తామని చెప్పిన సూపర్ సిక్స్ పథకాలు ఎక్కడ..?

**చిన్నారులపై రాష్ట్రంలో దాడులు ఎక్కువయ్యాయి**
**మహిళలకు ఈ ప్రభుత్వంలో రక్షణ లేకుండా పోయింది**
**పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ**



**తుగ్గలి,మేజర్ న్యూస్:** తుగ్గలి మండలం జి.ఎర్రగుడి గ్రామంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మా మాట్లాడుతూ వైయస్సార్ జిల్లా మైలవరం మండలం కంబాలదిన్నె గ్రామంలో గత రెండు రోజుల క్రితం నాలుగేళ్ల చిన్నారిపై అత్యాచారానికి గురైన సంగతి అందరికీ తెలిసిందే. కానీ ఇంతటి దారుణం జరుగుతున్న కడపలోనే ఉన్న మంత్రులు ఎవరు కూడా ఆ చిన్నారిని పరామర్శించకపోవడం చాలా బాధాకరం ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు ఇంతవరకు ప్రవేశ పెట్టలేదన్నా రు. టిడిపి అధికారంలోకి వచ్చినప్పటి నుండి మహిళలకు స్వేచ్ఛ లేకుండా పోయిందన్నారు మహిళలు బయటకు రావాలన్నా ఈ ప్రభుత్వంలో భయాందోళనకు గురవుతున్నారు టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందే విధంగా ఎన్నికల సమయంలో హామీ ఇవ్వడం జరిగిందన్నారు అయితే ఇప్పుడు సూపర్ సిక్స్ పథకాలు మాని ఇంటింటికి మద్యం సరఫరా చేస్తారని ఆమె ఆరోపించారు. ఒకపక్క రాష్ట్రంలో సంక్షేమం అందించడం పక్కనపెట్టి రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని అధికారంలోకి వచ్చి సంవత్సరం అయిన ఇంతవరకు ఒక హామీని కూడా నెరవేర్చలేకపోయారని తెలియజేశారు. గత ప్రభుత్వంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముందు చూపుతో మహిళల రక్షణ కోసం తీసుకువచ్చిన దిశ చట్టం వ్యవస్థను కూటమి ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని ఇప్పటి కైనా దిశ యాప్ ,దిశా పోలీస్ స్టేషన్లను కొనసాగించాల నీ ఆమె డిమాండ్ చేశారు .అనంతరం ఎర్రగుడి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ రామాంజనేయులు కుమారుడు మోహన్ మహేశ్వరి నూతన వధూవరులను ఆమె ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు నాగేష్ వైసీపీ మండల అధ్యక్షులు అట్లా గోపాల్ రెడ్డి వైసీపీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి నాగభూషణ్ రెడ్డి బసిరెడ్డి జగన్నాథ్ రెడ్డి రామకొండ సుధాకర్ రెడ్డి నాగప్ప గంగాధర వైసిపి నాకు తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ బోర్డ్ బిల్లు సవరణకు వ్యతిరేకంగా ఆళ్లగడ్డలో ముస్లిం సోదరుల నిరసన




నిరసన తెలుపుతున్న ముస్లిం సోదరులు

**ఆళ్లగడ్డ, మెజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ పట్టణంలో వక్ఫ్ బోర్డ్ బిల్లు సవరణకు వ్యతిరేకంగా ముస్లిం సోదరులు నిరసన వ్యక్తం చేశారు. ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డ్ ఆదేశాల మేరకు వక్ఫ బోర్డ్ బిల్లు సవరణకు వ్యతిరేకంగా ఆళ్లగడ్డ ముస్లిం సోదరుల ఆధ్వర్యంలో, మసీదు కమిటీల ఆధ్వర్యంలో ఆదివారం మధ్యాహ్నం మున్సిపాలిటీ కార్యాలయం నుండి పాత బస్టాండ్ మీదుగా నాలుగు రోడ్ల కూడలి వద్దకు చేరుకున్నారు. అక్కడ స్త్రీ, పురుషులు, కుటుంబ సభ్యులు ఇమాములు, మసీదు కమిటీ సభ్యులు, యువత, ఆళ్లగడ్డ ప్రజలందరూ ప్లే కార్డ్స్ చేతబట్టి వక్ఫ సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ నల్లజెండాలతో, జాతీయ జెండాలతో దేశభక్తిలో స్ఫూర్తిగా నిలుస్తూ మౌనంగా నిరసన తెలిపారు.

# చారిత్రక కట్టడాల పరిరక్షణ మన బాధ్యత

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్ :** నంద్యాల జిల్లా సంస్కృతి, సాంప్రదాయాలు, వారసత్వము చారిత్రక వైభవాన్ని పరిరక్షించేందుకు అందరం కృషి చేయాల్సిన అవసరం ఉందని ఇంటాచ్ నంద్యాల జిల్లా చాప్టర్ కన్వీనర్ ఎమ్.శివకుమార్ రెడ్డి ముఖ్య అతిథి, ఇంటాచ్ సంస్థ గవర్నింగ్ కౌన్సిల్ మెంబర్ కంభం చిన్నపురెడ్డి లు పిలుపునిచ్చారు. నంద్యాల పట్టణంలోని యోగా కాన్షస్ నెస్ ట్రస్ట్ నందు ఆదివారం ఇంటాచ్ సంస్థ భవిష్యత్తులో చేపట్టవలసిన కార్యక్రమాల గురించి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కన్వీనర్ శివ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఇంటాచ్ నంద్యాల చాప్టర్ మరియు, మన ఊరు మన గుడి మన బాధ్యత తరపున నంద్యాల జిల్లాలో పురాతన ఆలయాలు కోనేరులను శుభ్రపరచడం, అతిథి దేవోభవ కార్యక్రమం ద్వారా శ్రీశైలం వచ్చే కర్ణాటక భక్తులను ఆదరించడం వంటి కార్యక్రమాలు చేపట్టామన్నారు. భవిష్యత్తులో హెరిటేజ్ వాక్ ద్వారా ప్రజలను జాగృతం చేస్తామని చారిత్రక,సాంస్కృతిక విషయాలపై ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాలు, యూత్ క్లబ్బులు ఏర్పాటు చేస్తామన్నారు. నంద్యాల జిల్లాకు చెందిన వ్యాపారులు, ఉద్యోగులు, ఇతర వర్గాల వారు ఇంటాచ్ సంస్థలో సభ్యులుగా చేరి సాంస్కృతిక వారసత్వ పరిరక్షణలో భాగస్వామ్యం కావాలని కోరారు.. ముఖ్యఅతిథి చిన్నపరెడ్డి మాట్లాడుతూ నంద్యాల జిల్లా ఇంటాచ్ మెంబర్స్ కలిసికట్టుగా పనిచేసి పలు సేవా కార్యక్రమాలను నిర్వహించడం గర్వకారణం అన్నారు. శ్రీశైలం, మహానంది, అహోబిలం, ఓంకారం,యాగంటి లాంటి ప్రముఖ పుణ్యక్షేత్రాలు గల నంద్యాల జిల్లాలో ఆధ్యాత్మిక వైభవాన్ని పెంపొందించి యాత్రికులు సందర్శకులు పెరిగేలా ఇంటాచ్ సభ్యులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాచురోపతి వైద్యులు డాక్టర్ రామకృష్ణారెడ్డి శ్రీనిధి రఘువీర్ ,డాక్టర్ గెలివి సహదేవుడు, డాక్టర్ కిషోర్ కుమార్ ,అన్నెం శ్రీనివాస రెడ్డి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# కడప గడ్డపై జరిగే మహానాడుకు తరలిరండి

**-తెలుగు తమ్ముళ్లకు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి పిలుపు**



ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి

**ఎమ్మిగనూరు అర్బన్, మేజర్ న్యూస్:** ఈ నెల 27, 28, 29 తేదీలలో జరిగే..తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అతి పెద్ద పండుగైన మహానాడుకు పెద్ద సంఖ్యలో టీడీపీ శ్రేణులు తరలిరావాలని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వరరెడ్డి తెలుగు తమ్ముళ్లకు పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ అన్న నందమూరి తారక రామారావు జయంతిని పురస్కరించుకొని తెలుగుదేశం పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా కడప గడ్డపై నిర్వహిస్తున్న మహానాడుకు ఎమ్మిగనూరు నియోజకవర్గం నుంచి ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, నందమూరి అభిమానులు భారీగా తరలివచ్చి మహానాడును జయప్రదం చేయాలని ఎమ్మెల్యే బీవీ కోరారు.

# వక్ఫ్‌ను రక్షించండి-రాజ్యాంగాన్ని కాపాడండి




నిరసన చేస్తున్న దృశ్యం

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** వక్ఫ్‌ను రక్షించి రాజ్యాంగాన్ని కాపాడాలని మాజీ ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్, ఏఐఎంపిఎల్‌బి జిల్లా కన్వినర్ మౌలానా జకీర్‌లు అన్నారు. ఆదివారం వక్ఫ్‌ను రక్షించండి-రాజ్యాంగాన్ని కాపాడండి అనే నినాదంతో ముస్లింలు మౌన మానవహారం నిరసన చేపట్టారు. ఈ నిరసనలో మాజీ ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్, ఏఐఎంపిఎల్‌బి జిల్లా కన్వినర్ మౌలానా జకీర్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్‌డిఏ తీసుకొచ్చిన చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మౌలాన జకీర్ నిరసనను విజయవంతంగా నిర్వహించడంలో జాయింట్ యాక్షన్ కమిటీ(జెఏసి) సభ్యులు అందించిన సహకారం మరియు చురుకైన ప్రాతకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# ఉచిత కూలింగ్ మినరల్ వాటర్‌ప్లాంట్లు ప్రారంభించిన మాజీ సర్పంచ్ బిసి.రాజారెడ్డి

**– మసీదులు, చర్చీలు, ఆలయాల్లో మినరల్ వాటర్‌ప్లాంట్స్ ఏర్పాటుకు నిర్ణయం**
**– వరుస క్రమంలో మినరల్ వాటర్‌ప్లాంట్‌ల ఏర్పాట్లు**



మినరల్ వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న బి.సి రాజారెడ్డి

**బనగానపల్లెమేజర్,న్యూస్:** బనగానపల్లె పట్టణంలోని దొరకోట మసీదు, బి.సి కాలనీ సమీపంలో మాసుం బాషా ఖాద్రీ మసీదులలో బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బి.సి రాజారెడ్డి తన సొంత డబ్బులతో ఏర్పాటు చేసిన ఉచిత మినరల్ వాటర్‌ప్లాంట్‌ను ఆదివారంనాడు ప్రారంభించారు. బి.సి రాజారెడ్డి ఆయా మసీదులకు చేరుకోగానే వారు ఘనస్వాగతం పలికారు. తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభించి మసీదులకు అంకితం చేస్తారు. ఈ సందర్భంగా బి.సి రాజారెడ్డి మాట్లాడుతూ బనగానపల్లె పట్టణంలో ఆయా ప్రార్థనా మందిరాలకు భక్తుల దాహార్తిని తీర్చడం కోసం ఉచిత మినరల్ వాటర్‌ప్లాంట్‌ను ఏర్పాటు చేయడానికి ఏప్రిల్ 2వ తేదీ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. బనగానపల్లె పట్టణంలో 48 పెద్ద, చిన్న ప్రార్థనా మందిరాలు ఉన్నాయని ఆ మందిరాలకు సంబంధించిన కొంత మంది పెద్దలు తనను సంప్రదించి త్రాగునీటికి ఇబ్బందిగా ఉందని మినరల్ వాటర్‌ప్లాంట్ ఏర్పాటు చేయాలని కోరడంతో తమ తల్లిదండ్రులు కీ.శే. బి.సి గుర్రెడ్డి, బి.సి లక్ష్మమ్మ దంపతుల జ్ఞాపకార్థం ఉచితంగా మినరల్ కూలింగ్ వాటర్‌ప్లాంట్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. బనగానపల్లె పట్టణంలో అన్ని ప్రార్థనా మందిరాలకు ఈ సదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఆయా ప్రార్థనా మందిరాలకు సంబంధించి 100 నుంచి 1500లీటర్ల కెపాసిటి గల ప్రీమియం క్వాలిటీ వాటర్‌ప్లాంట్‌తోపాటు 80లీటర్ల కెపాసిటీ గల బ్లూస్టార్ కంపెనీకి చెందిన కూలింగ్ వాటర్ మెషీన్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రార్థనా మందిరాల వారు నిర్వహణ బాధ్యతలను వారే చూసుకోవాలని నీటిని వృధా చేయకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు.

# శ్రీ చౌడేశ్వరీదేవి ఆలయ అభివృద్ధికి విరాళం



విరాళం అందజేస్తున్న దృశ్యం

**బనగానపల్లెరూరల్ మేజర్, న్యూస్:** నందవరం శ్రీ చౌడేశ్వరీ అమ్మవారి ఆలయ అభివృద్ధి కోసం నందవరం వాస్తవ్యులు తూర్పునాటి అంకాలు కుమారుడు అశోక్ వారి కుటుంబ సభ్యులు రూ. 85వేల రూపాయల విరాళాన్ని ఆలయ డెవలప్‌మెంట్ కమిటీ ఛైర్మెన్ పి.వి కుమార్ రెడ్డికి అందించారు. ఆలయ అర్చకు లు దాతలను ఆలయ మర్యాదలతో సత్కరించి తీర్థప్రసాదాలను అందజేశారు.

# మహిళలకు, చిన్నారులకు కనీస భద్రత కరువు



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న దృశ్యం

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలోని ప్రజలకు ముఖ్యంగా మహిళలకు, చిన్నారులకు భద్రత కరువైందని ఆళ్లగడ్డ నియోజకవర్గం వైసీపీ నాయకులు భూమా కిషోర్ రెడ్డి ఆరోపించారు. ఈనెల 23న జమ్మలమడుగు నియోజక వర్గంలో అత్యాచారానికి గురై హత్య కాబడిన మండలంలోని తోడేండ్లపల్లె గ్రామ చిన్నారి కుటుంబీకులను ఆయన ఆదివారం పరామర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభం శుభం తెలియని మూడేళ్ల చిన్నారిపై అఘాయిత్యం చేయడం దారుణ ం అన్నారు. ఈ సంఘటనకు పాల్పడిన నిందితున్ని కఠినంగా శిక్షించాలన్నారు. కడప జిల్లా జమ్మలమడుగు నియోజకవర్గంలో ఇంత దారుణమైన సంఘటనన చోటు చేసుకున్న జిల్లా కేంద్రంలో మహానాడు ఏర్పాటులను పర్యవేక్షిస్తున్న రాష్ట్ర మంత్రులు పరామర్శించడానికి అదే జిల్లాలోని జమ్మలమడుగు రాకపోవడం శోచనీయం అన్నారు. సమాజంలో ఇలాంటి సైకోలకు తగిన గుణపాఠం చెప్పేలా శిక్షలు పడితే గాని ఇలాంటివి ఆగవు అన్నారు. రాష్ట్రంలో మద్యం విచ్చలవిడిగా దొరుకుతుండడంతో మద్యంకు బానిసలై సైకోలుగా మారి ఇలాంటి దారుణాలకు పాల్పడుతున్నారన్నారు. బాధితులకుఅండగాఉంటామన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు అంబటి మహేశ్వర్ రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి,శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా రాష్ట్ర అనుబంధ కమిటీలో బోరా మల్లికార్జునరెడ్డికి స్థానం



బోరా మల్లికార్జునరెడ్డి

**ప్యాపిలి, మేజర్‌న్యూస్:** వైయస్ఆర్‌సిపి రాష్ట్ర బూత్ కమిటీ వింగ్ సెక్రటరీగా ప్యాపిలి మండల వైకాపా నాయకులు బోరా మల్లికార్జునరెడ్డిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్. జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు మాజీ ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డిలు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఆదివారం బోరా మల్లికార్జునరెడ్డి ఒక ప్రకటనలో మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో వైయస్ఆర్‌సిపిలో తనను ఎంపిక చేయడంతో వైకాపా పార్టీని మరింత బలోపేతం చేయడానికి ఊతమిచ్చిందని, గతంలో ప్యాపిలి మండలంలో వైకాపా అభివృద్ధికి చేసిన కృషి వల్ల తనకు నేడు మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి అవకాశం కల్పించడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం మాజీ ముఖ్యమంత్రి వైయస్. జగన్ మోహన్‌రెడ్డి, మాజీ ఆర్థికశాఖమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డిలకు బోరా మల్లికార్జునరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## యోగాంధ్ర కార్యక్రమం స్థలం మార్పు

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** యోగాంధ్ర క్యాంపెయిన్‌లో భాగంగా జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో రాక్ గార్డెన్ వద్ద నేడు ఉదయం నిర్వహించే యోగా కార్యక్రమం వర్షం కారణంగా ఓర్వకల్లు మండల పరిధిలోని సోమయాజుల పల్లె గ్రామంలో ఉన్న ఓం శాంతి ఆశ్రమం ప్రజాపిత బ్రహ్మకుమారి మ్యూజియంకు మార్చబడింది. ఈ విషయాన్ని మండలంలోని ప్రజలందరు గమనించి సోమయాజుల పల్లెకు రావాలని ఎంపిడిఓ శ్రీనివాసులు తెలిపారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

**డోన్, మేజర్‌న్యూస్:** పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక ఆదివారం వెల్దుర్తి మండలం, గోవర్ధనగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పూర్వ ఉపాధ్యాయులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీనియర్ ఉపాధ్యాయులు అన్వర్ భాష, గణిత ఉపాధ్యాయులు ప్రభుచరణ్, శ్రీనివాసరెడ్డి, రమాదేవి, శ్రీనివాస్‌కుమార్, ఎండి.కృష్ణయ్య, పిఈటి మెహబూబ్‌భాష, కృష్ణమూర్తిలు మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమానికి రావడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. 1996-2001 సంవత్సరంలో చదువుకున్న విద్యార్థులు 25 సంవత్సరాల అనంతరం కలుసుకోవడం అనేది చారిత్రాత్మక విషయమనీ వారన్నారు. ఇంత గొప్ప కార్యక్రమాన్ని చేపట్టడం పట్ల విద్యార్థులను అభినందించారు. ఎక్కడో పుట్టి, ఎక్కడో పెరిగి 25 సంవత్సరాల తరువాత కలుసుకోవడం అనేది చాలా సంతోషంగా ఉందన్నారు. చదువుకున్న రోజుల్లో జరిగిన తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని ఆనందం వ్యక్తం చేశారు. అలాగే పూర్వ విద్యార్థులు తమ గురువుల దగ్గర చదువుకున్న జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం గురువులకు పూలమాలలు, శాలువాలతో సత్కరించి, కేక్‌కట్ చేసి మెమంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థినీ, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.




ఆత్మీయ సమ్మేళనంలో పూర్వపు ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు

# టౌన్ బ్యాంక్ ఎన్నికలు ఎప్పుడు నిర్వహించిన సిద్ధం..

టౌన్ బ్యాంకు చైర్మన్, డైరెక్టర్లు



విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతున్న టౌన్ బ్యాంకు చైర్మన్, డైరెక్టర్లు

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం, సీఎం చంద్ర బాబు నాయుడు, ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి ఆశీర్వాదంతో నామినేటెడ్ పదవులు చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్ల గా నియమించడం జరిగిందన్నారు. తాము ఎన్నికల ఎప్పుడు వద్దనలేదని, రాజ్యాంగ బద్దంగా టౌన్ బ్యాంక్ ఎన్నికల నిర్వహించిన పోటీకి సిద్ధంగా ఉన్నామని బ్యాంకు చైర్మన్ ప్రతాప్ ఉరుకుందయ్య శెట్టిని, వైస్ చైర్మన్ బండా నరసప్పలు పేర్కొన్నారు. స్థానిక బ్యాంకులో ఆదివారం విలేఖర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ నరసప్ప మాట్లాడుతూ టౌన్ చైర్మన్ ఉరుకుందయ్య శెట్టిని వయో వృద్దుడు అని హేళనగా మాట్లాడడం సరికాదన్నారు. గత 5 ఏళ్లుగాఅనుభవం,నైతిక భాద్యతతో బ్యాంకు ను ముందుకు తీసుకు వెళ్తున్న వ్యక్తిని వయో వృద్ధుడు అని మాట్లాడడం సోచనీయమన్నారు. బ్యాంకుకు సంబందించిన ప్రజలు రుణాల విషయంలో ఇబ్బందులు పడుతున్న తరుణంలో లీగల్ ఒపీనియన్ కొరకు బ్యాంక్ నుంచి తాత్కాలికంగా న్యాయ సలహాదారులను తీసుకోవడం జరిగిందని, బ్యాంక్ ఇప్పటి వరకు న్యాయ సలహాదారులను లేరన్న విషయాన్నీ వైసీపీ నాయకులు గుర్తు పెట్టుకొని మాట్లాడాలన్నారు. గత టౌన్ బ్యాంకు చైర్మన్ కొమ్ము రాజశేఖర్ బినామీ పేర్లతో రుణాలు తీసుకున్నారని, బ్యాంకు ఉద్యోగులను వాడుకొని, బ్యాంకు ధనాన్ని ఎటువంటి సంతకాలు లేకుండా తీసుకున్నారని ఆరోపించారు. ఈ విషయాన్నీ తాము ముందుగానే పసిగట్టినట్లు వారి తెలుసుకొని ఈ విషయం బయటకు వస్తే వైసీపీ పార్టీకి ఎక్కడ చెడ్డ పేరు వస్తుందని ముందుగానే మాపై వైసీపీ నాయకులు బురద జల్లుతున్నారని తెలిపారు. ఈ విషయంపై స్థానిక పోలీసు స్టేషన్ లో కూడా ఫిర్యాదు కూడాచేసినట్లు తెలిపారు. టౌన్ బ్యాంకు ధనాన్ని ఎవరూ దుర్వినియోగం చేస్తున్నారో త్వరలోనే చట్టం తన పని తాను చేసుకుని పోతుందని స్పష్టం చేశారు. బ్యాంక్ అభివృద్ధికి సలహాలు సూచనలుఇవ్వాలన్నారు. సమావేశంలో టౌన్ బ్యాంకుడైరెక్టర్లు పాల్గొన్నారు.

# కురువ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు




**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్ :** నంద్యాల పట్టణ కురువ సంఘం ఆధ్వర్యంలో పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ లో మంచి మార్కులు సాధించిన కురువ విద్యార్థులకు ఆదివారం ప్రతిభా పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమం పట్టణం లోని నారాయణ జూనియర్ కళాశాల లో జరిగిన కార్యక్రమం లో నంద్యాల పట్టణ కురువ సంఘం అధ్యక్షుడు కైప విజయకిరణ్ ఆధ్వర్యంలో ప్రతిభ సాధించిన విద్యార్థులకు పురస్కారాలు అందజేసారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కైప విజయ కిరణ్ మాట్లాడుతూ సంఘంలో కీర్తి ప్రతిష్టలు సంపాదించాలంటే విద్య ముఖ్యమైనదని మరియు కుటుంబ సామాజిక పరిస్థితులను కూడా విద్యా ప్రభావితం చేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నంద్యాల పట్టణ కురవ సంఘం కమిటీ సభ్యులు కళ్ళే విజయ్ కుమార్, సంకల శ్రీరాములు, కత్తి శంకర్, కైప హరినాథ్ బాబు, పసుల శివరాం, బన్నూరు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కురిసిన వర్షాలకు కుంటలా తలపిస్తున్న వీధి రస్తాలు

★ మురగునీటిని తొలగించి రస్తాలకు సీసీ రోడ్డును నిర్మించండి

**హొళగుంద,మేజర్‌న్యూస్:** విస్తారంగా కురుస్తున్న వర్షాలకు వీధులు చిత్తడి చిత్తడిగా మారాయి. వీధి రస్తాలో వర్షపు నీరు నిల్వ నిలిచిపోవడంతో రస్తాలు కుంటలుగా తలపిస్తున్నాయి. హొళగుంద మేజర్ గ్రామంలో 5వ వార్డులోని దేవమ్మ అవ్వ,సవదత్తి యల్లమ్మ దేవి దేవాలయాలకు వెళ్లే ప్రధాన వీధి రస్తా కుంటాగా తలపిస్తుంది. కురిసిన వర్షాలకు పై భాగం నుండి వర్షపు నీరు వచ్చి చేరడంతో కల్వర్టు వద్ద నీరు నిల్వగా నిలిచింది. దింతో పాదాచారులు, దిచక్ర వాహనదారులు రస్తాలో తిరగడానికి చాలా ఇబ్బందులు ఎదుర్కోంటున్నారు. దేవమ్మ దేవాలయం ముందు,కల్వర్టు ముందు సీసీ రోడ్డును నిర్మించాలని గ్రామ పంచాయితీ గ్రామ సభలో వార్డు మెంబర్‌తో పాటు వీధి వాసులు సర్పంచ్,గ్రామ కార్యదర్శికి అర్జీని సమర్పించడం జరగింది. సీసీ రోడ్డును నిర్మించడానికి గ్రామ సభలో తీర్మానం కూడా చేశారు. తీర్మానం చేసి నెలలు గడుస్తున్నా వీధి రస్తాకు మాత్రం సీసీ రోడ్డు ఇంత వరకు నోచుకోలేదని ప్రజలు విమర్శిస్తున్నారు. గ్రామంలో పలు వీధులో అభివృద్ధి పనులు చేపడుతున్నారని గానీ మా వీధి రస్తాకు ఎందుకు సీసీ రోడ్డును నిర్మించలేక పోతున్నారంటు వీధి వాసులు ప్రశ్నిస్తున్నారు. ఒక్క సారీ రస్తాను సందర్శించి రస్తా దుస్థిని చూసైనా ప్రధాన రస్తాను వెంటనే మరమ్మత్తును చేయాలని ప్రజలు కోరుతున్నారు.



దేవమ్మ దేవి దేవాలయానికి వెళ్లే ప్రధాన రస్తా దుస్థితి ఇది

# ఇచ్చిన హామీలు అమలు చేయాలి

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** ఉపాధ్యాయుల, ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదికతో జరిపిన చర్చల్లో భాగంగా ఉపాధ్యాయ బదిలీలకు సంబంధించి కమీషనర్ ఇచ్చిన హామీలు కర్నూలు జిల్లాలో అమలు కాకపోవడంతో నేడు సోమవారం ఉదయం 10 గంటలకు జిల్లా విద్యా శాఖ కార్యాలయం వద్ద ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిరసన చేపడుతున్నట్లు ఐక్యవేదిక నాయకులు తెలిపారు. ఆదివారం ఐక్యవేదిక నాయకులు డిఈఓను కలిసి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కమీషనర్ ఉపాధ్యాయ సంఘాలతో జరిపిన చర్చల్లో భాగంగా ఉన్నత పాఠశాలల్లో క్రమబద్దీకరణకు సంబంధించి 1:49 పాటిస్తామని చెప్పడం, ఎస్‌జిటి ఉపాధ్యాయులకు మ్యానువల్ విధానంలో కౌన్సిలింగ్ నిర్వహిస్తామని చెప్పడం లాంటి అనేక హామీలు చేసినప్పటికీ అవి క్షేత్ర స్థాయిలో అమలు కావడం లేదన్నారు. అలాగే క్రమబద్దీకరణకు గురైన ఉపాధ్యాయుల విషయంలో పాత స్టేషన్ పాయింట్స్ సరిగా కేటాయించకపోవడం ప్రత్యేక కేటగిరీ గల ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ బదిలీలలో బ్లాకింగ్ విధానం విధించడం లాంటి అసంబద్ధ విధానాలకు వ్యతిరేకంగా నేడు డిఈఓ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు. ఇప్పటికైనా సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్ర స్థాయిలో ఉద్యమ కార్యాచరణ చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపి టీచర్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఇస్మాయిల్, ఆనందం, ఎస్‌టియు ప్రధాన కార్యదర్శి జనార్ధన్, యుటిఎఫ్ అధ్యక్షులు రవికుమార్, ఎంపిటిఎఫ్ 257జిల్లా అధ్యక్షులు రంగన్న, ఆప్త అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సేవాలాల్ నాయక్, మధుసూదన్ రెడ్డి, ఆపస్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నాగిరెడ్డి, నాగేశ్వర నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# బహుళ ధృవ ప్రపంచం దిశగా...

**రష్యాలోని కజాన్‌లో బ్రిక్స్ 16వ శిఖరాగ్ర సమావేశాలు విజయ వంతంగా ముగిశాయి. బ్రిక్స్‌ను బలోపేతం చేయటం ద్వారా అమెరికా ఆధ్వర్యంలోని పాశ్చాత్య దేశాల ఏకపక్ష ధోరణులకు చెక్ పెట్టటమే కాక యుద్ధభయం నుంచీ విశ్వశాంతి దిశగా సాగాలని తీర్మానించాయి. భారత్‌తో కయ్యానికి కాలు దువ్వు తున్న కెనడాకు, పరోక్షంగా మద్దతు పలుకుతున్న దేశాలకు ఇదో హెచ్చరిక. చైనాతో ద్వైపాక్షిక చర్చల ఫలితంగా సరిహద్దు ఉద్రిక్తతలు చల్లారటం భారతదేశానికి ఈ సదస్సు వల్ల కలిగిన ప్రధాన లాభంగా చెప్పవచ్చు.**

బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, దక్షిణాఫ్రికా అనే ఐదు ప్రధాన దేశాల ఆర్థిక వ్యవస్థల సమూహానికి సంక్షిప్త రూపం బ్రిక్స్. 2009 నుండి, బ్రిక్స్ దేశాలు ఏటా అధికారిక శిఖరాగ్ర సమావేశాలు నిర్వహిస్తున్నాయి. సభ్య దేశాల మధ్య రాజకీయ, సాంస్కృతిక, ఆర్థిక, వైజ్ఞానిక రంగాల్లో పరస్పర సహాయ సహకారాలను ప్రోత్సహించడం బ్రిక్స్ లక్ష్యం. ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంకు లాంటి అంతర్జాతీయ సంస్థల్లో అభివృద్ధి చెందుతున్న దేశాల ప్రాతినిధ్యం పెంచేందుకు, వాటి గళాన్ని వినిపించేందుకు ఈ కూటమి ఏర్పాటైంది. షాంఘైలో బ్రిక్స్ ప్రధాన కార్యాలయం ఉంది.

**చరిత్ర**

"బ్రిక్" అనే పదాన్ని 2001 లో అప్పటి గోల్డ్మన్ సాచ్స్ అసెట్ మేనేజ్మెంట్ ఛైర్మన్ జిమ్ ఓ'నీల్ తన బిల్డింగ్ బెటర్ గ్లోబల్ ఎకనామిక్ బ్రిక్స్ అనే పుస్తకంలో ఉపయోగించాడు. వాస్తవానికి, అసలు నివేదికలో రీసెర్చ్ అసిస్టెంట్‌గా ఉన్న రూప పురుషోత్తమన్ ఈ పదాన్ని ఉపయోగించారు. బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా విదేశాంగ మంత్రులు న్యూయార్క్ నగరంలో 2006 సెప్టెంబరులో ఐరాస అసెంబ్లీ జనరల్ డిబేట్ సమయంలో సమావేశమయ్యారు. తరువాత ఇది బ్రిక్ కూటమిగా మారింది. యెకాటెరిన్‌బర్గ్‌లో బ్రిక్ మొట్ట మొదటి అధికారిక శిఖరాగ్ర సమావేశం 2009 జూన్ 16న జరిగింది. 2010 డిసెంబరు 24 న దక్షిణాఫ్రికా అధికారికంగా సభ్య దేశంగా మారింది సౌతాఫ్రికా చేరికతో బ్రిక్ కాస్తా బ్రిక్స్‌గా మారింది. 2024 జనవరిలో ఇరాన్, ఈజిప్ట్, ఇథియోపియా, సౌదీ అరేబియా, యూఏఈలను బ్రిక్‌లో చేర్చుకున్నారు. మలేసియా, టర్కీ లాంటి దేశాలు బ్రిక్స్‌లో చేరేందుకు దరఖాస్తు చేసుకున్నాయి. మరో 30కిపైగా దేశాలు ఈ కూటమిలో చేరేందుకు ఆసక్తి చూపుతున్నాయి.

**బ్రిక్స్ ప్రాధాన్యం**

బ్రిక్స్ దేశాల మొత్తం జనాభా 324 కోట్లు. వీటి మొత్తం స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) 26 ట్రిలియన్ డాలర్లు (రూ. 2,162 లక్షల కోట్లు). అంటే ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో 26 శాతం. ప్రపంచంలో రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్న చైనా మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగే క్రమంలో వేగంగా అడుగులేస్తున్న భారత్ ఈ కూటమిలో సభ్య దేశాలు కావడంతో.. బ్రిక్స్ కూటమి నిర్ణయాలను ప్రపంచ దేశాలు, ముఖ్యంగా పశ్చిమ దేశాలు నిశితంగా గమనిస్తున్నాయి.

**BRICS లక్ష్యాలు**

- సభ్య దేశాల మధ్య సంబంధాలను బలోపేతం చేయటం.
- వివిధ విషయాలలో పరస్పర సహకారానికి. ( రష్యా చమురు దిగుమతులపై పశ్చిమ దేశాలు ఆంక్షలు విధించిన తర్వాత, ఈ చమురును భారత్, చైనా భారీగా దిగుమతి చేసుకున్నాయి.)
- "బ్రిక్స్ దేశాలకు అంతర్జాతీయ వ్యవహారాలు, హక్కుల్లో ప్రాధాన్యం పెరిగేలా చేయటం.
- సభ్య దేశాలకు అంతర్జాతీయ వేదికపై వారి స్వరాన్ని పెంచడానికి.
- సభ్య దేశాల మధ్య వాణిజ్యం,ఆర్థిక సంబంధాలను ప్రోత్సహించడానికి
- ఉపాధి అవకాశాలను ఏర్పాటు చేయటం.
- బ్రిక్స్ సభ్య దేశాల మధ్య శాంతి , సామరస్యాన్ని తేవటం.



**16వ శిఖరాగ్ర సమావేశాలు**

రష్యాలోని కజాన్‌లో బ్రిక్స్ 16వ శిఖరాగ్ర సమావేశాలు జరిగాయి. ఈ సదస్సులో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, భారత ప్రధాని నరేంద్ర మోదీ, చైనా అధినేత జీ జిన్‌పింగ్, ఐరాస సెక్రెటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రెస్ తదితర ప్రపంచ నేతలు పాల్గొన్నారు.

**'బ్రిక్స్ ప్లస్'**

ప్రపంచ ఆర్థికవ్యవస్థలో మూడోవంతు వాటా ఉన్న 'బ్రిక్స్' కూటమి తన పదహారవ శిఖరాగ్ర సదస్సును దిగ్విజయంగా జరుపుకుంది. బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, దక్షిణాఫ్రికాలతో పాటుగా, ఈజిప్ట్, ఇరాన్, ఇథియోపియా, అరబ్ ఎమిరేట్స్ వచ్చిచేరడంతో ఈ కూటమి ఇప్పుడు 'బ్రిక్స్ ప్లస్'గా మరింత బలపడింది. దాదాపు ముప్పై ఆరుదేశాలు ఈ సదస్సులో వివిధ రూపాల్లో, పాత్రల్లో భాగస్వాములు అయ్యాయి. రష్యాతో పాశ్చాత్యదేశాల వైరం పతాకస్థాయిలో ఉన్న కాలంలో, అది ఆతిథ్యమిస్తున్న సదస్సు విజయవంతం కావడం రష్యా పట్ల ఉన్న విశ్వాసాన్ని తెలియచెబుతోంది. అది ఒంటరి కాదనే సంకేతాన్నిచ్చింది.

**బ్రిక్స్ సదస్సు భారత్‌కు ఉపయోగమేనా..**

బ్రిక్స్ సదస్సు భారత్‌కు బాగానే ఉపకరించింది. పుతిన్ చొరవ, మధ్యవర్తిత్వం వల్ల ఐదేళ్ళుగా రగులుతున్న ఇండియా-చైనా సరిహద్దులు కాస్తంత శాంతించ బోతున్నాయి.

కజాన్‌లో భారత ప్రధాని మోదీ, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ మధ్య చర్చలు ద్వైపాక్షిక సంబంధాల పురోగతిలో గొప్ప ముందడుగు. చైనా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి లిన్ జియాన్ భారత్‌తో కలిసి పనిచేసేందుకు సిద్ధమని, ద్వైపాక్షిక సంబంధాలను వ్యూహాత్మక, దీర్ఘకాల ప్రయోజనాల ప్రాతిపదికన మరింత ఎత్తుకు తీసుకెళ్తామన్నారు. మోదీ-జిన్ పింగ్ మధ్య చర్చలు ఫలించాయని భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు.

ఈ సయోధ్య ఎంతకాలం అన్న ప్రశ్న అటుంచితే, ఘర్షణలు, ఉద్రిక్తతలు లేని స్థితి ముందుముందు కనీసం కొంతకాలం ఉండబోతోంది. పెట్రోలింగ్ పాయింట్లన్నీ చేతికివచ్చి, సైనిక ప్రతిష్టంభన పూర్తిగా తొలగిపోయి, ఎవరికివారు వెనకడుగువేసే ఈ ఒప్పందాన్ని రెండు దేశాలూ చరిత్రాత్మకంగానే అభివర్ణిస్తున్నాయి. రాబోయే రోజుల్లో ఉభయదేశాలు పరస్పర విశ్వాసంతో, సయోధ్యతో వ్యవహరిస్తే ఈ ఒప్పందం చారిత్రాత్మకం అవుతుంది. ప్రస్తుత ప్రపంచ పరిణామాల నేపథ్యంలో, ఇది స్వాగతించవలసిన మార్పే. రష్యా, చైనా అధ్యక్షులు తనపక్కన ఉండగా భారతప్రధాని థంబ్స్ అప్ ప్రదర్శన మారినవాతావరణానికీ, మూడుదేశాల మధ్యా పెరిగిన సయోధ్య, సమన్వయాలకు నిదర్శనం.

**ఉక్రెయిన్ యుద్ధం**

ఉక్రెయిన్ యుద్ధానికి సంబంధించి ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యాలు చేశారు. గతంలోనే పుతిన్, జెలెనెస్కీలతో చర్చించారు. భారత్ మధ్యవర్తిత్వానికి సిద్ధమని మరోసారి ప్రకటించారు.

**ఇరాన్‌తో చర్చలు**

ఇరాన్‌తోనూ, దాని మద్దతున్న హమాస్, హిజ్బొల్లాల తోనూ ఇజ్రాయెల్ యుద్ధంలో ఉన్న తరుణంలో ఇరాన్ కొత్త అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్‌తో మోదీ భేటీ అయ్యారు.

**భద్రతామండలిలో భారత్‌కు శాశ్వత సభ్యత్వం**

కజాన్ సదస్సుతో బ్రిక్స్‌లో కొత్త ఉత్సాహం వచ్చింది. బహుళధృవ ప్రపంచం ఆకాంక్షలకు అనుగుణంగా సదస్సు సాగింది. ఐక్యరాజ్యసమితి భద్రతామండలిలో భారత్‌కు శాశ్వత సభ్యత్వం కల్పించడం మిగతా ప్రపంచానికి, మరీ ముఖ్యంగా గ్లోబల్ సౌత్‌కు మేలు చేస్తుందని భారత్ మరోమారు గట్టిగా చెప్పుకోగలిగింది.

**సాధించాల్సినవి....**

- బ్రిక్స్ కార్యకలాపాలను విస్తరించడం, సభ్య దేశాల సంఖ్యను పెంచడం.
- రెండు ప్రధాన ప్రపంచ సమస్యలు వాతావరణ మార్పు మరియు అభివృద్ధి ఫైనాన్స్ పైనే దృష్టి సారించింది. దాని పరిధిని పెంచడం అవసరం .
- సంస్థ యొక్క ప్రస్తుత నిర్మాణాన్ని సంస్కరించడం, గ్లోబల్ మార్కెట్‌లో వివిధ మార్పులను దృష్టిలో ఉంచుకోవడం
- డాలరు ప్రాధాన్యతను తగ్గించే చర్యలు తీసుకోవాలి. అంతర్జాతీయ వాణిజ్యం, ఆర్థిక వ్యవస్థల్లో అమెరికా డాలరుకు పోటీగా ఉమ్మడి కరెన్సీని ఏర్పాటు చేయటం. (బ్రిక్స్ దేశాలకు ఉమ్మడి కరెన్సీ అవసరంలేదని 'బ్రిక్' ప్రతిపాదనను తొలిసారి తీసుకొచ్చిన జిమ్ ఓ నీల్ అన్నారు.)
- దేశాల మధ్య అంతరాయం సంస్థ మొత్తం పనితీరును ప్రభావితం చేసే అవకాశం ఉంది. పశ్చిమ దేశాలతో సంబంధాల విషయంలోనూ బ్రిక్స్ దేశాల మధ్య విభేదాలు ఉన్నాయి.
  "బ్రిక్స్‌ను పశ్చిమ దేశాలతో పోరాటానికి ప్రతీకగా రష్యా చూస్తోంది. యుక్రెయిన్‌పై దాడి తర్వాత విధించిన ఆంక్షలను దీని ద్వారా తప్పించుకోవాలని రష్యా చూస్తోంది" చైనా బ్రిక్‌సను తన గుప్పిట్లో పెట్టుకోవాలని పావులు కదుపుతోంది.
- 2014లో బ్రిక్స్ దేశాలు 250 బిలియన్ డాలర్లతో (రూ. 20.78 లక్షల కోట్లు) న్యూ డెవలప్‌మెంట్ బ్యాంక్ (ఎన్‌డీబీ)ను ఏర్పాటుచేశాయి. అభివృద్ధి చెందుతున్న దేశాలకు రుణాలు ఇవ్వడమే దీని లక్ష్యం. దీనిని మరింతగా విస్తరించాలి.

**ఐక్యరాజ్య సమితి ప్రభ సన్నగిల్లుతున్న వేళ, అధికారం ప్రస్తుతం పశ్చిమ దేశాల నుంచి బ్రిక్స్ లాంటి అభివృద్ధి చెందుతున్న దేశాల వైపుగా మారుతోంది. నేడు బ్రిక్స్‌లో ప్రధాన దేశాలన్నీ ప్రత్యక్షంగానో పరోక్షంగానో సరిహద్దుదేశాలతో పోరాటం చేస్తున్నాయి. అందుకే అంతర్జాతీయ వివాదాలను శాంతియుతంగా పరిష్కరించుకోవాలని కజాన్‌లో బ్రిక్స్ 16వ శిఖరాగ్ర సమావేశాలలో తీర్మానించారు. అగ్రదేశాల ఆధిపత్యానికి అడ్డుకట్టవేసి వర్ధమాన దేశాల ఆకాంక్షలకు అనుగుణంగా పని చేసినపుడే బ్రిక్స్ లక్ష్యం నెరవేరుతుంది.**



"బ్రిక్స్ దాని కొత్త రూపంలో, ప్రపంచ మానవాళిలో 40% మరియు ఆర్థిక వ్యవస్థలో 30% ప్రాతినిధ్యం వహిస్తుంది. బ్రిక్స్ 30 ట్రిలియన్ డాలర్ల కంటే పెద్ద ఆర్థిక వ్యవస్థ. గత రెండు దశాబ్దాల్లో బ్రిక్స్ ఎన్నో విజయాలు సాధించింది. రాబోయే కాలంలో, ఈ సంస్థ ప్రపంచ సవాళ్లను ఎదుర్కొనేందుకు మరింత ప్రభావవంతమైన మాధ్యమంగా అవతరిస్తుంది అని నేను విశ్వసిస్తున్నాను.

**– భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ**



"చైనా మరియు భారత దేశం రెండూ ప్రాచీన నాగరికతలు, ప్రధాన అభివృద్ధి చెందుతున్న దేశాలు మరియు ప్రపంచ దక్షిణాదిలో ముఖ్యమైన సభ్యులు. మా సంబంధిత ఆధునికీకరణ ప్రయత్నాల లో మేమిద్దరం కీలక దశలో ఉన్నాము. ఇది మన రెండు దేశాలు మరియు ప్రజల ప్రాథమిక ప్రయోజనాలకు ఉత్తమంగా ఉపయోగపడుతుంది...'

**– 'చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్**

## బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశాలు

| | |
|---|---|
| 1. 2009 జూన్ 16 రష్యా యెకటేరిన్ బర్గ్ | 9. 2017 సెప్టెంబర్ 3-5 చైనా జియోమెన్ |
| 2. 2010 ఏప్రిల్ 15 బ్రెజిల్ బ్రెసిలియా | 10. 2018 జూలై 25-27 దక్షిణాఫ్రికా జొహన్స్‌బర్గ్ |
| 3. 2011 ఏప్రిల్ 14 చైనా సన్యా | 11. 2019 నవంబర్ 13-14 బ్రెజిల్ బ్రెసిలియా |
| 4. 2012 మార్చి 12 ఇండియా న్యూఢిల్లీ | 12. 2020 నవంబర్ 17 రష్యా సెయింట్ పీటర్‌బర్గ్ |
| 5. 2013 మార్చి 26-27 దక్షిణాఫ్రికా డర్బన్ | 13. 2021 సెప్టెంబర్ 9 ఇండియా న్యూఢిల్లీ |
| 6. 2014 జూలై 14-16 బ్రెజిల్ ఫోర్ట్‌లెజా | 14. 2022 జూన్ 22 చైనా బీజింగ్ |
| 7. 2015 జూలై 8-9 రష్యా ఉఫా | 15. 2023 ఆగస్టు 22-24 దక్షిణాఫ్రికా జొహన్స్‌బర్గ్ |
| 8. 2016 అక్టోబర్ 15-16 ఇండియా గోవా | 16. 2024 అక్టోబర్ 22-24 రష్యా కజాన్ |

## జాతీయ స్థాయి ఉషూ పోటీలకు కర్నూలు విద్యార్థులు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** ఈ నెల 26నుండి 31వ తేదీ వరకు తమిళనాడు రాష్ట్రంలో ఈ రోడ్డులో జరిగే 25వ జాతీయ స్థాయి సబ్ జూనియర్ ఉషూ పోటీలకు కర్నూలు నుండి 8మంది విద్యార్థులు పాల్గొంటున్నారని జిల్లా ఉషూ సంఘం కార్యదర్శి టి శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో అభినందన కార్యక్రమం ఏర్పాటు చేసి క్రీడాకారులకు అభినందనలు తెలియజేశారు. టి సాయి దామిని, ఎంవిఎస్ సాయి తన్మై, షేక్ షాజిదా, ఎం యశితరెడ్డి, ఓ ఉదయ్, రిషి మహేందర్, ఎస్ఎం సాదిక్, టి సాయి అరవింద్ అనే క్రీడాకారులు పాల్గొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోచ్ చిరంజీవి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నేడు ప్రజా ఫిర్యాదుల స్వీకరణ

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్ :** నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమీషనర్ యస్ రవీంద్రబాబు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం 10.30గంటల నుండి కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. అన్ని విభాగాల అధికారులు అందుబాటులో ఉంటారని తెలిపారు. నగర పరిధిలోని ప్రజలకు తమ కాలనీల్లో ఏవైన స్థానిక సమస్యలుంటే లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయవచ్చన్నారు. కావున నగర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమీషనర్ కోరారు.

## 256మంది యోగా మాస్టర్ ట్రైనర్స్‌కు శిక్షణ



యోగాసనాలు వేసిన దృశ్యం

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** మాస్టర్స్ ట్రైనర్స్‌కి రెండ్రోజుల శిక్షణలో భాగంగా రెండోరోజు 256మంది మాస్టర్ ట్రైనర్స్‌కు శిక్షణ ఇవ్వడం జరిగిందని జిల్లా విద్యా శాఖ అధికారి శామ్యూల్ పాల్, సెట్కూరు సిఈఓ వేణుగోపాల్‌లు తెలిపారు. ఆదివారం స్థానిక ఇండోర్ స్టేడియంలో యోగాంధ్ర-2025 యోగా సాధన, అవగాహన మాసోత్సవం సందర్భంగా మాస్టర్ ట్రైనర్స్‌కు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల స్థాయిలోని ట్రైనర్స్‌కు ట్రైనింగ్ ఇచ్చేందుకు ఇండోర్ స్టేడియం, ఔట్‌డోర్ స్టేడియం నందు 256మంది మాస్టర్ ట్రైనర్స్‌కు రెండ్రోజులు శిక్షణ ఇస్తున్నామన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం ఆదివారం ఉదయం మురాజి దేశాయ్ నేషనల్ యూనిస్టిట్యూట్ ఆఫ్ యోగ వారు ప్రత్యక్ష ప్రసారం ద్వారా శిక్షణను ఇచ్చారన్నారు. నగరంలో ఔట్‌డోర్ స్టేడియంలో మాస్టర్ ట్రైనర్స్‌కు, ఇండోర్ స్టేడియంలో మహిళా మాస్టర్ ట్రైనర్స్‌కు శిక్షణ నిర్వహిస్తున్నామన్నారు. ఈ మాస్టర్ ట్రైనర్స్ రెండ్రోజుల్లో పూర్తిగా యోగా నేర్చుకుని మండల స్థాయిలో గుర్తింపు పొందిన ట్రైనర్స్‌కు ఈ నెల 27నుంచి 31వ తేదీ వరకు శిక్షణ ఇస్తారన్నారు. యోగా క్యాంపెయిన్ ముందుకు తీసకెళ్లాల్సిన బాధ్యత మాస్టర్ ట్రైనర్స్‌పై ఉందన్నారు. కార్యక్రమంలో డిఎస్‌డిఓ భూపతిరావు, ఆయుష్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ శ్రీనివాస్‌రావు, రాష్ట్ర యోగా సంఘం కార్యదర్శి అవినాష్ శెట్టి, మెడికల్ ఆఫీసర్స్ ప్రసాద్, యోగాచార్యులు విజయ్ కుమార్, మునిస్వామి తదితరులు పాల్గొన్నారు.


## ఆశోక్ వర్మ మృతి పార్టీకి తీరనిలోటు


మృతుడికి నివాళులర్పిస్తున్న వైసీపీ నాయకులు

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** మంత్రాలయం మండల కేంద్రంలోని రాఘుసుధా ఆశోక్ వర్మ అనారోగ్యంతో బాధపడుతూ, ఆదివారం తెల్లవారుజాము న మృతి చెందాడు. విషయం తెలుసు కొన్న ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, రాంపురం రెడ్డి సోదరులు ఫోన్‌లో కుటుంబ సభ్యులను పరామర్శించారు. వైఎస్సార్సిపి నేత ప్రదీప్‌రెడ్డి, మండల అధ్యక్షులు భీమారెడ్డిలు వేర్వేరుగా సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య గారితో కలిసి ఆశోక్ వర్మ బౌతిక కాయంకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆశోక్ వర్మ మృతి పార్టీకి తీరనిలోటన్నారు. వారి కుటుంబానికి ఎల్లప్పుడు అండగా ఉంటామని భరోసా నిచ్చారు. వీరితోపాటు వ్యవసాయ సలహా మండలి మాజీ సభ్యుడు మల్లికార్జున, ప్రజాప్రతి నిధులు, వైఎస్సార్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అట్టహాసంగా భాస్కర్ యాదవ్ ప్రమాణ స్వీకారం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** పట్టణంలోని గోకుల కృష్ణ దేవాలయంలో ఆళ్లగడ్డ తాలూకా యాదవ సంఘం అధ్యక్షులుగా బండారు భాస్కర్ యాదవ్ చేత రాష్ట్ర యాదవ సంఘం అధ్యక్షులు శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి వెంకటయ్య ను అట్ట హసంగా ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా భాస్కర్ యాదవ్ మాట్లాడుతూ ఆళ్లగడ్డ తాలూకాలోని యాదవుల అభ్యున్నతికి కృషి చేస్తానన్నారు. అనంతరం భాస్కర్ యాదవ్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రామ ఆచారి, కృష్ణమాచారి, బాల్లీశ్వర్ రెడ్డి, కాంత రెడ్డి, రామదండు పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## యోగాసనాల ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోండి

**:- కమీషనర్ రవీంద్రబాబు**



యోగాసనాల్లో పాల్గొన్న అధికారులు, విద్యార్థులు

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్ :** యోగాంధ్ర మాసోత్సవంలో భాగంగా నగరపాలక సంస్థ ఆద్వర్యంలో బిర్లా కాంపౌండ్‌లోని ఖానా-ఖజానా నందు ప్రతిరోజు ఉదయం 6గంటల నుండి 7గంటల వరకు నిర్వహిస్తున్న యోగా ఆసనాల శిక్షణను నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక కమీషనర్ యస్ రవీంద్రబాబు కోరారు. ఆదివారం ఆయన ఖానా-ఖజానా వద్ద యోగా ఆసనాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ యోగా సాధనతో బహుళ ప్రయోజనాలున్నాయని, యోగాతో మానసిక, శారీరక ఆరోగ్యం ఎంతో మెరుగుపడుతుందన్నారు. రోగ నిరోధక శక్తిని పెంచి ఒత్తిడిని తగ్గిస్తుందని, శ్రేయస్సును పెంచుతుందని పేర్కొన్నారు. యోగాసనాలు శరీర వశ్యతను, బలాన్ని, సమతుల్యతను పెంచుతాయని, ప్రశాంతత, ఆధ్యాత్మిక చింతన వృద్ధి చెందుతాయని తెలిపారు. కావున ప్రతి పౌరుడు యోగాను రోజువారి జీవితంలో భాగం చేసుకోవాలని కమీషనర్ సూచించారు. మేనేజర్ చిన్నరాముడు, ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, డిఈఈ గిరిరాజు, పారిశుద్ద్య తనిఖీదారుడు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో కానిస్టేబుల్ మృతి

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ సమీపంలో ఆదివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో కానిస్టేబుల్ శేఖర్ మృతి చెందాడు. ఆళ్లగడ్డ పోలీసులు తెలిపిన వివరాల మేరకు రాత్రి నుండి డ్యూటీలో ఉన్న ఎస్.శేఖర్(పిసి. 3904) కోయిలకుంట్ల మరియు ప్రస్తుతం ఆళ్లగడ్డ సబ్ డివిజన్ క్యూఆర్టీ టీంలో ఉన్నాడు. కానిస్టేబుల్ శేఖర్ చాగలమర్రి టోల్ ప్లాజా వద్ద నైటీ ఇన్చార్జి ఎస్ఐ తో పాటు విధులు పూర్తిచేసుకుని హైవే వెహికల్ నందు ఆళ్లగడ్డకు వస్తూ ఆళ్లగడ్డ పట్టణ శివారులోని హైవే గార్డెన్ దాబా వద్ద ఆగి టీ తాగారు. అనంతరం కానిస్టేబుల్ శేఖర్ తనకు పని ఉందని అటుగా వెళ్తున్న ఒక బైక్ ఏపీ 04 ఏ క్యూ 3023 ను ఆపి ఆళ్లగడ్డ పట్టణం వైపుగా వస్తూ ఉండగా వెనుక వైపు నుండి ఒక పాల వాహనం తగిలింది. ఈ సంఘటనలో కానిస్టేబుల్ శేఖర్ కు తలకు బలమైన గాయమైంది.తీవ్ర రక్తస్రావం కావడంతో మెరుగైన చికిత్స నిమిత్తం నంద్యాల ఉదయానంద హాస్పిటల్‌కు తరలించారు. చికిత్స పొందుతూ కానిస్టేబుల్ శేఖర్ మృతి చెందాడు. మోటార్ సైకిల్ నడుపుతున్న అనిరుద్‌కు రక్త గాయాలయ్యాయి. ప్రమాదా నికి కారణమైన పాల వాహనం డ్రైవర్ను అదుపులోకి తీసుకున్నామ నిపోలీసులు తెలిపారు.కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు.


మృతి చెందిన కానిస్టేబుల్ శేఖర్, నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

**కానిస్టేబుల్ శేఖర్ మృతి పట్ల ఎమ్మెల్యే ఘన నివాళి :** రోడ్డు ప్రమాదంలో తలకు బలమైన గాయమై చికిత్స పొందుతూ మృతి చెందిన కానిస్టేబుల్ శేఖర్ మృతదేహానికి ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శేఖర్ కుటుంబ సభ్యులను ఓదార్చారు. ప్రభుత్వ నుండి శేఖర్ కు అందాల్సినవి అన్ని తనే దగ్గరుండి ఏర్పాటు చేయిస్తానని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు.


## కడప గడప మహానాడును చారిత్రాత్మకంగా జరుపుకుందాం

**:- నాయిబ్రాహ్మణ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పాలకవీటి విజయ కుమార్**

**కర్నూలు రూరల్, మేజర్‌న్యూస్ :**
రాష్ట్రవ్యాప్తంగా టిడిపి కార్యకర్తలు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న మహానాడు-2025 తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తర్వాత కడప గడపలో ఈ నెల 27, 28, 29వ తేదీల్లో గతంలో ఎన్నడూ జరగని విధంగా కనివిని ఎరుగని రీతిలో నిర్వహించబడుతుందని నాయిబ్రాహ్మణ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పాలకవీటి విజయ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ 27న పార్టీ ప్రతినిధుల సభ, పార్టీ విధివిధానాలు, సిద్ధాంతాలు కార్యచరణపై కేడర్‌కు దిశానిర్దేశం చేయనున్నారని, 28న ప్రతినిధుల సభతో పాటు కూటమి ప్రభుత్వం చేపట్టిన పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై రూపొందించిన ముసాయిదా తీర్మాణంపై చర్చించనున్నారని తెలిపారు. 29న 10లక్షల మందితో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు. ఈ మహానాడు కార్యక్రమానికి ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లాలోని ప్రతి నియోజకవర్గం నుండి తెదేపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మన నాయిబ్రాహ్మణ సోదర,సోదరీమణులు హాజరై కడప మహానాడును చారిత్రాత్మకంగా జరుపుకుందామని విజ్ఞప్తి చేశారు.

## గిరిజన ఉత్పత్తులను జిల్లాలకు విస్తరించాలి

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో గిరిజనులు తయారు చేసే ఉత్పత్తులను గిరిజన కోఆపరేటివ్ కార్పొరేషన్ ద్వారా అన్ని జిల్లాలకు విస్తరింపచేయాలని ఎరుకల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరుకల రాజు కోరారు. ఆదివారం కర్నూలు జిల్లాకు వచ్చిన గిరిజన కోఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్‌ను ఎరుకల రాజు కలిసి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గిరిజనులు తయారు చేసినటువంటి ఉత్పత్తులు, అరకు కాఫీ ఉత్పత్తులను అన్ని జిల్లాల్లోని మార్కెట్‌లలో ప్రతి రైతుబజార్‌లలో గిరిజన కోఆపరేటివ్ కార్పొరేషన్ ద్వారా విక్రయించేందుకు మార్కెటింగ్ శాఖ ఆద్వర్యంలో గిరిజన ఉత్పత్తులను అమ్మేందుకు ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఆయన కోరారు. జిల్లాకు మొదటిసారిగా వచ్చిన చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్‌కు ఘనస్వాగతం పలికి జిల్లాలోని గిరిజనుల సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగుల సంఘం చైర్మన్ బద్దూ నాయక్, ఫ్యాప్టో చైర్మన్ సేవాలాల్ నాయక్, వెంకట రమణ నాయక్, రాము నాయక్, చంద్ర నాయక్ తదితరులు పాల్గొన్నారు.


చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్‌ను కలిసిన గిరిజన నాయకులు

## రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో జీవించాలి

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :**
రౌడీషీటర్లు నేర ప్రవృత్తికి స్వస్తి పలికి సత్ప్రవర్తనతో జీవించాలని జిల్లా ఎస్పీ విక్రాంత్‌పాటిల్ అన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఆదివారం జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. నేరనియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు అన్ని స్టేషన్ల పరిధిలో రౌడీ షీటర్లకు, నేర చరిత్ర గల వారికి, చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రౌడీషీటర్లు చట్టవ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే అట్టివారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.


రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ ఇస్తున్న పోలీసులు

# ప్రజల కష్టాలు పట్టని కూటమి పాలన

★ప్రజా పంపిణి వ్యవస్థ మార్పుతో పేదలపై కక్షసాదింపు
★బియ్యం వాహనాలు నిలిపివేత హేయమైనపని
★36 వేల కుటుంబాలను రోడ్డునేశారు
★వారికోసం న్యాయమైన పోరాటం చేస్తాం
★వైకాపా సమన్వయకర్త బుట్టా రేణుక


ఎండియు వాహనదారుల కష్టాలు వింటున్న బుట్టా

**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** కూటమి పాలనలో ఏడాదిగా ప్రజలకష్టాలను గాలికొదలి.. పేదలపై కక్షసాదింపు చర్యలకు పూనుకుంటుందని ఇందుకు తార్కాణం ప్రజాపంపిణి వ్యవస్థలో తీసుకొచ్చిన మార్పులు సాక్షాలుగా నిలుస్తాయంటూ ఎమ్మిగనూరచు వైకాపా సమన్వయకర్త బుట్టారేణుక మండిపడ్డారు. ఆదివారం ఎమ్మిగనూరు పార్టీ కార్యలయంకు నిద్యవసరసరుకుల పంపిణి వాహనాల భాధితులు ఆమెను కలిశారు. వారి కష్టాలను అమెకు విన్నవించుకున్నారు. ఎండియు వాహనాలు ఇంటింటా నిత్యవసర సరుకులు అందిస్తే పేదలు కూలీలకు వెళ్లి ఆదాయం పెంచుకుంటారనే సదుద్దేసంలో జగనన్న పాలనలో ఇంటికే రేషన్ అందించగా నేడు రాష్ట్రంలో పాలన సాగిస్తున్న వారు రాష్ట్రంలో ఉద్యోగాలు కొత్తవి ఇవ్వకపోగా ఉన్న ఉద్యోగాలనే తీసివేస్తూ నిరుద్యోగలను చేస్తున్నారని ఆరోపించారు. వాలెంటియర్ వ్యవస్థ, విలే జ్ వైద్యశాలల ఉద్యోగులతో పాటు నేడు రేషన్ బండ్లు తొలగించి వేలమందిని నిరుద్యోగులు చేసిన మహాఘన తను మూటగట్టుకున్నారన్నారు. 20 లక్షల ఉద్యోగాలు ఇచ్చేది దేవుడెరుగు కాని ఉన్న ఉద్యోగులను తొలగించడం ఏంటన్నారు. ఎండియు ఉద్యోగులకు గత ప్రభుత్వం 2027 వరకు ఒప్పందం


బుట్టా కుటుంబాన్ని సత్కరిస్తున్న పట్టణ కమిటి

కుదుర్చుకున్నా కూడా దానిని విస్వరించి పేదలజీవితాలతో చెలగాటం ఆడుతున్నారని దుయ్యబట్టారు. ఒక ఎండియు వాహనదారుల , హెల్పర్లుతో కలిపి ఈనెల 36 వేల ఉద్యోగాలను తొలగించిన నీచ సంస్కృతికి నాందిపలికిన పాలన చూస్తూంటే ప్రజలకు విసుగు వస్తుందన్నారు. ఇచ్చిన ఆరు హామీలను ఏడాదిగా అమలు చెయ్యకపోయినా రాష్ట్ర ప్రజలకు 1.60 లక్షల కోట్ల రూపాయలు అప్పుబారం పెట్టారన్నారు. పేదల పక్షాన మాజీ ముఖ్యమంత్రి జగనన్న న్యాయపోరాటానికి సిద్ధం కాక తప్పదన్నారు. ఆయన బాటలో వైకాపా శ్రేణులు ముందుంటామని హెచ్చరించారు.

**పార్టీకి కార్యకర్తలే కొండంత అండ .. సమన్వయంలో ముందుకుపోదాం :** వైకాపాకు కార్యకర్తలే కొండంత అండగా ఉంటారని. అందరూ సమిష్టిగా 2029 ఎన్నికల వరకు సమన్వయంతో ముందుకు పోదాం అంటూ బుట్టారేణుక పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణ శివారులో ఓరెస్టారెంట్ నందు పట్టణ అద్యక్షులుగా ఎన్నికైన నాగేశప్పకు పార్టీ నేతలు సన్మాణ కార్యకర్మం చేపట్టారు. ఈసందర్భంగా హజరు అయిన ఆమె మాట్లాడుతూ 2029 ఎన్నికలకు సమయం ఉన్నా మన ముందు స్థానిక సంస్థల ఎన్నికలు ఉన్నయని ఈ నేపద్యంలో అందరూ కలిసికట్టుగా ప్రజల్లోకి వెళ్లి కూటమి పాలన మోసాలను విడమరిచి చెప్పాలన్నారు. స్థానికంగా పార్టీ దూసుకెళ్తే 2029 ఎన్నికల్లో క్కడ మన గెలుపు సుసాద్యం అయి అక్కడ జగనన్న ముఖ్యమంతి కావడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బుట్టా శివనీలకంఠ, బుట్టా ప్రతుల్ వైకాపా ముఖ్యనాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.

# జోరుగా వానలు..విత్తుకు సిద్ధమవుతున్న రైతులు

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** జిల్లాలో గత నాలుగైదు రోజులుగా ఈదురు గాలులు భారీ ఉరుములు మెరుపులతో పాటు జోరుగా వానలు కురుస్తున్నాయి.వర్షాలు ముందుగా కురవడం వల్ల రైతులు సాగుకు సమాయత్తం అవుతున్నారు. అలాగే పెద్దకడుబూరు మండలంలోచిన్నతుంభళం. కల్లు కుంట. కంభళదిన్నే. హెచ్.మురువణీ. రాగిమాన్‌దోడ్డి.గంగులపాడు. హనుమాపురం. ముచ్చిగేరి. గవి గట్టు. హులికన్వి. పెద్దకడుబూరు రంగాపురం. చిన్నకడుబూరు. తారాపురం.మేకడోనా. జాల వాడీ. నౌలకల్ వంటి పలు గ్రామాల్లో రైతులు తమ తమ పంట చేనలో ముంగారు పత్తి విత్తనాలు నాటు కోవడం జరిగిందని అయాగ్రామాల రైతులు తెలిపారు. అలాగే మరికొన్ని గ్రామాల్లో అయితే ఇప్పుడిప్పుడే పోలాలను దుక్కిదున్ను కోవడం. ఎరువులను చల్లుకోవడం పోలాలను చదును చేసుకొంటు న్నారు. అధేవిధంగా రైతులు కూడా సాగుకు సిద్ధం అవుతున్నారు.



## ప్రజా ఫిర్యాదుల వేదికను సద్వినియోగం చేసుకోండి

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతనిధి :** కర్నూలు కలెక్టరేట్ కార్యాలయంలో నేడు (సోమవారం) జరిగే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రం, మున్సిపల్ కార్యాలయాలు, డివిజన్ స్థాయిలో ప్రజా ఫిర్యాదుల వేదిక కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. అర్జీల పరిష్కార సమాచారం కోసం 1100కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చున్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలన్నారు.



## ప్రభుత్వ లాంఛనాలతో కానిస్టేబుల్‌కు అంత్యక్రియలు


శేఖర్ (ఫైల్‌పోటో), గాలిలోకి కాల్పులు జరుపుతున్న దృశ్యం

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** మండలంలోని మద్దూరు గ్రామానికి చెందిన కానిస్టేబుల్ సాత్రి శేఖర్(28) పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. గత నెల నుండి డిఎస్‌పి కార్యాలయంలో క్యూఆర్‌టిలో విధులు నిర్వహిస్తున్నాడు.విధి నిర్వహణలో భాగం గా ఆళ్ళగడ్డ పట్టణ సమీపంలోని జాతీయ రహదారిపై ఆదివారం తెల్లవారుఝామున జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు.నంద్యాల జిల్లా ఎస్‌పి అధిరాజ్‌సింగ్ రాణా ఆదేశాల మేరకు డిఎస్‌పి ప్రమోద్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది మండలంలోని మద్దూరు గ్రామానికి చేరుకొని మృతదేహంపై పుష్పగుచ్ఛం ఉంచి గౌరవ వందనం చేశారు. ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. గాలిలోకి మూడు రౌండ్లు కాల్పులు జరిపి ఘన నివాళులర్పించారు. అంతిమ యాత్రగా శేఖర్ మృతదేహాన్ని ఊరేగింపుగా తీసుకెళ్లి అంత్యక్రియలు చేశారు. అనంతరం అంత్యక్రియల నిర్వహణకై ప్రభుత్వ సహాయం క్రింద రూ 25 వేలు డిఎస్‌పి అందజేసారు. మృతునికి బార్య,ఇద్దరు సంతానం కలరు.కార్యక్రమంలో రూరల్ సిఐ మురళిదర్‌రెడ్డి,ఎస్‌ఐలు సురేష్, మల్లికార్జున రెడ్డి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పుడమికి గొడుగు


పుడమికి గొడుగులా ఉన్న దృశ్యం

**ఉయ్యాలవాడ, మేజర్‌న్యూస్ :** వానాకాలం మొదలైందంటే ఇంట్లో దాచి ఉంచిన గొడుగులను దుమ్ము దులిపి బయటికి తీస్తాం. అలాగే పశువుల కొట్టానికి ఆకులు, తీగలు కలిపి పెరిగిపోయి పుడమికి గొడుగులా అమర్చారా అన్నట్లుగా తయారైంది ఈ చెట్టు. ఉయ్యాలవాడలోని కొండన్న ఇంటి వద్ద ఇటీవల ఎడతెరపి లేకుండా కురిసిన వర్షాలకు ఈ దృశ్యం చూపరులను ఆకట్టుకుంటుంది. నిరుపయోగంగా ఉన్న పశువుల పాక చుట్టూ ఉన్న చెట్లు ఏపుగా పెరిగిపోయి ఈ విధంగా తయారైంది. ప్రకృతి చెక్కిన శిల్పంలా ఉందని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు.

# జిల్లా నాయకులకు మహానాడు పాసులు

:- టిడిపి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి



నాయకులకు పాసులను అందచేస్తున్న తిక్కారెడ్డి

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** కడపలో ఈ నెల 27, 28, 29వ తేదీల్లో జరుగనున్న మహానాడుకు హాజరు కానున్న జిల్లా నాయకులకు పాసులను అందచేసినట్లు టిడిపి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక తెదేపా కార్యాలయంలో 4రకాల పాసులను జిల్లా తెదేపా కార్యాలయం నుండి నాయకులకు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టేజి పాసులు, వివిఐపి పాసులు, విఐపి పాసులు, వాహన పాసులు అలాగే జీవితకాలం పార్టీ సభ్యత్వం తీసుకున్న వారికి ప్రత్యేక పాసులను అందచేసినట్లు తెలిపారు. తెదేపా నిర్వహించనున్న ఈ మహానాడు వేడుకలకు పార్టీకి చెందిన జిల్లా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వేలాదిగా హాజరై జిల్లా ప్రత్యేకతను చాటాని పిలుపునిచ్చారు.

# కడపలో జరిగే టీడీపీ మహానాడుకు తరలిరండి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** ఈనెల 27,28,29 తేదీలలో కడపలో నిర్వహిస్తున్న తెలుగుదేశం పార్టీ మహానాడుకు నంద్యాల నియోజకవర్గానికి టీడీపీ కార్యకర్తలు, ప్రజలు, నేతలు తరలిరావాలని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని రాజ్ థియేటర్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ముఖ్య నేతలతో మంత్రి ఫరూక్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈకీలక భేటీలో నంద్యాల నియోజకవర్గం ప్రత్యేక పరిశీలకుడు, శాసనమండలి సభ్యుడు పేరాబత్తుల రాజశేఖర్, రాష్ట్ర కార్యదర్శి పోతురాజు రవికుమార్‌లు హాజరయ్యారు. కడపలో జరిగే మహానాడుకు నంద్యాల నియోజకవర్గం నుంచి భారీగా నాయకులు, కార్యకర్తలు రావాలని, పట్టణంలోని 42వార్డులు, నియోజకవర్గ పరిధిలో ప్రతి గ్రామం నుంచి నాయకులు, కార్యకర్తలు తరలిరావాలన్నారు. కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సమగ్ర సన్నాహాలు చేయాలని నాయకులకు సూచనలు ఇచ్చారు.

